జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 249 | హైదరాబాద్, జూన్ 29 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




# టీ హబ్ 2.0 ప్రారంభించిన కేసీఆర్

## ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ హబ్

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ హబ్ ఫేజ్ 2ను తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 278 కోట్ల వ్యయంతో ఈ ఇన్నోవేషన్ సెంటర్‌ను రాయదుర్గంలో నిర్మించింది. ఇందులో రెండు వేలకు పైగా స్టార్టప్‌లను నిర్వహించుకునే వీలుంది. టీ హబ్ 2 మొత్తం 3.14 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ భవనంలో మొత్తం 10 అంతస్థులు ఉన్నాయి. జులై ఒకటి నుంచి ఇందులో స్టార్టప్‌లు తమ ఆపరేషన్స్ ప్రారంభించనున్నాయి.

**చేయూత**

టీ హబ్ 2 ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. భారత్ లో స్టార్టప్ ఏకో సిస్టం కి అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సరికొత్త ఆవిష్కరణలతో వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర స్టార్టప్ పాలసీ కార్పొరేట్‌కి, ఎంటర్ప్రెన్యూర్ లకి సహాయపడేలా ఈ టీ హబ్‌కి రూపకల్పన చేశామన్నారు. కలిసి పనిచేస్తూ ఒకరికి ఒకరు సహాయం



అందించుకోవాలని సూచించారు.

**రోల్ మోడల్**

దేశంలో టీ- హబ్ రోల్ మోడల్ గా నిలుస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. ఫేజ్ వన్‌లో నిర్మించిన టీ-హబ్ కంటే ఇది ఐదు రెట్లు పెద్దదని సీఎం తెలిపారు. టీ హబ్ 2 రాకతో టాప్ టెన్ గ్లోబల్ సిస్టం లో తెలంగాణ ఉందని సీఎం వెల్లడించారు. ఆటోమొటివ్, ఫార్మా, అగ్రి, డిఫెన్స్ సిస్టం లలో టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు.

**కేటీఆర్‌కి అభినందనలు**

తెలంగాణ లో ఐటీ అభివృద్ధి కి కృషి చేస్తున్న ఐటీ మినిష్టర్ కేటీఆర్ కి నా అభినందనలు తెలిపారు సీఎం కేసీఆర్. ఇకపై విద్యాశాఖని మరింత ముందుకు తీసుకెళ్తామని కూడా చెప్పారు. ఇందుకోసం తమ వంతు సహకారం అందివ్వాలని ఐటీ ప్రతినిధులను ఆయన కోరారు.

# పండుగలా రైతుబంధు..

## తొలిరోజు 19.98 లక్షల మందికి అందిన రూ.586కోట్ల సాయం

హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. సీఎం కేసీఆర్ ఆడిన మాట మేరకు రైతులకు మేలు చేసే రైతుబంధు పథకం 9వ విడత రైతుల దరి చేరింది. వ్యవసాయం పండగ చేసేందుకు కంకణబద్దులైన సీఎం కేసీఆర్ కల ఫలిస్తోంది. రైతాంగానికి పెట్టుబడి సాయంతో స్వర్ణయుగానికి పునాది పడింది. సన్నకారు రైతులకు ఇకపై పంటసాగుకు వడ్డీ వ్యాపారులను, మనీలెండర్స్‌ను ఆశ్రయించే దుస్థితికి చరమగీతం పడింది. కాల్‌మనీ వ్యాపారుల కబంధ హస్తాలనుంచి రైతాంగాన్ని విముక్తం చేసేందుకు తెలంగాణ సర్కార్ దేశంలోనే చారిత్రాత్మకంగా అందిస్తున్న రైతుబంధు 9వ విడత నగదు జమ మంగళవారం ఆరంభమైంది. తద్వారా రాష్ట్రంలోని 1.53కోట్ల ఎకరాల్లో సాగుతో పచ్చగా కళకళలాడేందుకు సర్కార్ సాయం ఊతంగా నిల్వనుంది. తొలివిడతగా రైతుబంధు సాయంకింద మంగళవారం ఎకరం లోపు రైతులకు ఖాతాల్లో నిధులను జమ చేసింది. వానాకాలం సీజన్‌లో రూ. 7508 కోట్లను చెల్లించనుంది. మంగళవారం ఉదయం 11 గంటలనుంచే రైతుబంధు నిధుల అందజేత ప్రారంభమైంది. తొలిరోజు ఎకరం లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు రైతుబంధు సాయం జమ చేయగా, బుధవారంనుంచి వరుసగా రైతుల ఖాతాల్లో నగదు జమ కానుంది. 68.94లక్షల మంది రైతాంగానికి వరుస క్రమంలో నిధులు అందనున్నాయి. ఈ దఫా కొత్తగా 3.64లక్షల మంది కొత్త




రైతులు రైతుబంధును అందుకుంటున్నారు. రైతుబంధు ఖాతాలో 1.5లక్షల ఎకరాల వ్యవసాయ భూమి వచ్చి చేరింది. మంగళవారంనాడు 19.98 లక్షల మంది ఎకరంలోపు భూమి కల్గిన రైతులకు రూ.586.65కోట్లను ప్రభుత్వం వారివారి ఖాతాల్లో జమ చేసింది. ఈ నేపథ్యంలో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. 11.73లక్షల ఎకరాలకు రైతుబంధు సాయం తొలిరోజు అందింది. దీంతో సాగు పనులు జోరందుకోనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వానలు కురుస్తుండటం, ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేత ఆరంభించడంతో ఇక రైతాంగం పొలాం బాట పట్టనుంది. రూ.7508 కోట్ల నిధులను ప్రభుత్వం కోటి 53లక్షల 44వేల 486 ఎకరాలకు అందిస్తోంది.

# హైదరాబాద్‌కు మోడీ.. హై సెక్యూరిటీ



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్ షెడ్యూల్ ఖరారైంది. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనేందుకు వస్తున్న మోడీ తొలిసారి రెండు రోజుల పాటు హైదరాబాద్ లో ఉండనున్నారు. జులై 2న స్పెషల్ ఫ్లైట్ లో బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా రాజ్ భవన్ వెళ్తారు. అనంతరం హెచ్ఐసీసీలో జరిగే కార్యవర్గ సమావేశాల్లో పాల్గొంటారు. మొదటి రోజు కార్యక్రమం పూర్తైన అనంతరం తిరిగి రాజ్ భవన్ చేరుకోని రాత్రికి అక్కడే బస చేయనున్నారు. జులై 3న హెచ్ఐసీసీలో జరిగే రెండు రోజు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం పరేడ్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. సభ అనంతరం ఆ రాత్రికి రాజ్ భవన్ లో బస చేస్తారు. 4న ఉదయం బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి స్పెషల్ ఫ్లైట్‌లో ఏపీకి వెళ్లనున్నారు. ప్రధాని రాక నేపథ్యంలో హెచ్ఐసీసీలో జరిగే బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలకు, పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభకు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని రెండు రోజుల పర్యటన సందర్భంగా 5వేల మందికి పైగా పోలీసు బలగాలతో సెక్యూరిటీ ఉంటుంది. హెచ్ఐసీసీతో పాటు పరేడ్ గ్రౌండ్స్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీజీ కమాండోలతో పాటు కేంద్ర బలగాలు పహరా కాయనున్నాయి. సైబరాబాద్, హైదరాబాద్ కమీషనరేట్లకు చెందిన ఇద్దరు డీసీపీ స్థాయి అధికారులు, ఎస్పీజీ బలగాలతో కమ్యూనికేట్ చేసుకుంటారు. పీఎంఓతో పాటు ఎస్పీజీ సీనియర్ అధికారులు ఇప్పటికే రాష్ట్ర పోలీస్ అధికారులతో మాట్లాడి.. భద్రతా వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. హెచ్ఐసీసీ, పరేడ్ గ్రౌండ్స్, రాజ్ భవన్ ఏరియాలను 48గంటల ముందు నుంచే ఎస్పీజీ బృందాలు ఆధీనంలోకి తీసుకోనున్నాయి. పీఎం మోడీ మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ పై పీఎంఓ అధికారులతో హైదరాబాద్ పోలీసులు ఇప్పటికే చర్చించారు. జూలై 2,3న వెదర్ రిపోర్ట్స్ కూడా భద్రతా విభాగానికి వాతావరణ శాఖ అధికారులు అందించారు. ప్రధానితో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు కూడా హైదరాబాద్ కు రానున్నారు. వారి భద్రత కోసం అదనపు బలగాలను సిద్దంగా ఉంచాలని రాష్ట్ర పోలీసులు నిర్ణయించారు.

(మిగతా 2లో..)

# అమ్మా... మాకు న్యాయం మీరే చెయ్యాలి

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున అర్ధరాత్రి మమ్మల్ని అరెస్ట్ చేసింద్రు
- అటవి భూములపై హక్కు పత్తాలు ఇస్తానన్న ముఖ్యమంత్రి అన్యాయం చేస్తుండు
- అడవిలో పుట్టి పెరిగినోల్లం ఇపుడు మాకు హక్కులు లేదంటే ఎట్లబతకాలే
- రాష్ట్ర గవర్నర్ తమిళ సై ని కలిసి గోడు వెళ్ళబోసుకున్న ఆదివాసీ గిరిజన మహిళలు



మంచిర్యాల బ్యూరో, జూన్28, ప్రజాపాలన:అమ్మా...మాకు న్యాయం మీరే చెయ్యాలి. అడవి ని నమ్ముకున్న మమ్మల్ని మీకు అటవిభూములపై హక్కులు లేవంటూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున అర్ధరాత్రి మమ్మల్ని అరెస్ట్ చేసింద్రు అంటూ మంచిర్యాల జిల్లా దండేపెల్లి మండలం కోయపోచం గూడెం కు చెందిన పన్నెండు మంది గిరిజన మహిళల గవర్నర్ తమిళ సై కి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ అద్వర్యం లో మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అదివాసీ గిరిజనులు గవర్నర్ ను కలిశారు.

(మిగతా 2లో..)

# 9 నెలల తరువాత రాజ్‌భవన్‌కు కేసీఆర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: సుమారు 9 నెలల తర్వాత రాజ్‌భవన్ కు వెళ్లారు సీఎం కేసీఆర్. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అయితే గత కొంత కాలంగా గవర్నర్ వర్సెస్ సీఎం అన్నట్లుగా వ్యవహారం నడుస్తోంది. దీంతో రాజ్ భవన్ కు దూరంగా ఉంటున్నారు. చివరి సారిగా గతేడాది అక్టోబరు 11న రాజ్‌భవన్‌కు వెళ్లారు కేసీఆర్. అప్పటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ప్రమాణస్వీకారంలో ఆయన పాల్గొన్నారు.

(మిగతా 2లో..)

# రేపే పదో తరగతి పరీక్షా ఫలితాలు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:పదో తరగతి పరీక్ష ఫలితాలు రేపు విడుదల కానున్నాయి. జూన్ 30 ఉదయం 11.30 గంటలకు జూబ్లీహిల్స్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి టెన్త్ రిజల్ట్స్ రిలీజ్ చేయనున్నారు. విద్యార్థులు వెబ్ సైట్లలో ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. (మిగతా 2లో..)




జై భీమ్

పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.

గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.

ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.

మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

# చికెన్ అమ్మకాలపై పర్యవేక్షణ ఏది..?



మంచిర్యాల టౌన్, జూన్ 28, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా కేంద్రంలో జోరుగా సాగుతున్న చికెన్ వ్యాపారం కనీస నియమాలు పాటించని వ్యాపారులు అడుగు అడుగున మోసమే, చికెన్ కొనుగోలుదారుల కు నష్టమే అయినా పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం,ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తం అయి చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన.

**కానరాని తునికలు, కొలతల అధికారులు?**

చికెన్ కొనుగోలుదారుల కి చికెన్ కొనబోతే చికెన్ తునికల లో మోసమే కనిపిస్తుంది, నాణ్యమైన చికెన్ అందించడం లో వ్యాపారుల నిర్లక్షం, చికెన్ అమ్మకానికి ముందే ఎక్కువ బరువు కోసం నీటిలో ఉంచడం, కొనుగోలు సమయంలో వేసిన తుకం బయట తుకానికి తేడాలు ఉండటం, కొనుగోలు చేసిన చికెన్ కవర్ లో వాటర్ రావడంతో ప్రజలు మోస పోతున్నామని తెలిసిన తప్పనిసరిగా నిత్యావసర సరుకు గా మారిన చికెన్ కొనక తప్పడం లేదని వాపోతున్నారు.

**చికెన్ వేస్ట్ నిర్వహణ పై పర్యవేక్షణ శూన్యం..?**

కోళ్లను కోసినక మిగిలిన వ్యర్థాలను సరిగా నిర్వహించడం లేదు, ఈ వ్యర్థాలను కొన్ని షాపుల వారు జన సంచార ప్రదేశాలలో పడవేయడం తో చుట్టుపక్క నివాసం ఉండే వారికి దుర్గంధం వస్తుందని, దానితో పలు రకాల వ్యాధులకు వ్యాపించి, అనారోగ్య సమస్యలను బరించ వలసి వస్తుందని అంటున్నారు. ఈ వ్యర్దల నిర్వహణ పై మున్సిపల్, గ్రామ పంచాయితీ అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

**చికెన్ పై లోపించిన పర్యవేక్షణ..**

చికెన్ వ్యాపారుల పై జిల్లా యంత్రాంగం చర్యలు తికోడంలో విఫలమైందని స్థానికులు అంటున్నారు, నిత్యం లక్షల్లో వ్యాపారం జరుగుతుండగా, అధికారులు మాత్రం నూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, మున్సిపల్ శాఖ శానిటరీ ఇన్స్పెక్టర్, ఫుడ్ ఇన్స్పెక్టర్, కలసి పర్యవేక్షణ బాధ్యతలను సక్రమంగా అమలు చేయాలని, కానీ సిబ్బంది కొరత మూలంగా నామమాత్రపు తనిఖీలు నిర్వహించి చేతులు దులపుకుంటున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చికెన్ కొనుగోలుదారులకు నాణ్యమైన చికెన్ అందించే లాగున చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

**చిప్పకుర్తి శ్రీనివాస్ విద్యార్థి నాయకుడు.**

మంచిర్యాల చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూలీ పనులు చేసుకోవడనికి వచ్చినవారు అనేక మంది మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఉంటున్నారు, చికెన్ కొనుగోలుదారుల లో అధిక శాతం మంది ఈ కూలీ లే ఉంటారు. వీరి యొక్క డబ్బులను, సాధారణ ప్రజల ను చికెన్ వ్యాపారులు నాణ్యమైన చికెన్ ఇవ్వకుండా దోసుకుంటున్నారు. చికెన్ షాపుల్లో ఖచ్చితమైన తూనికలు, ధరలను పాటించే ల అధికారులు చర్యలు తీసుకోవాలని.

## బొగ్గు గనుల్లో ప్రైవేటీకరణను కార్మికులందరూ ఐక్యంగా ఎదుర్కోవాలి

**సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టి, మనీ రామ్ సింగ్**



బెల్లం పల్లి 20 ఎనిమిది ప్రజా పాలన ప్రతి నిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయటానికి కుట్రలు పన్నుతున్నాయని కార్మిక వర్గం సమిష్టిగా ఎదుర్కొని ప్రైవేటీకరణను ఆపు కోవాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి టి, మనీ రామ్ సింగ్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి లోని సివిల్ డిపార్ట్మెంట్లో నిర్వహించిన గేట్ మీటింగ్ లో మాట్లాడుతూ సింగరేణిలో రోజ రోజుకు ప్రైవేటీకరణ వేగవంతం అవుతుందని భూపాలపల్లి కేటీకే 8వ ఇంక్లైన్ గనిలో ఎస్ డి ఎల్ యంత్రాలను కాంట్రాక్టర్లకు అప్పగించే ఏర్పాట్లు చేస్తున్నా రని, దీని కోసం టెండర్లు కూడా పిలిచిందని ఆరోపించారు, ఇప్పటికే బెల్లంపల్లి శాంతి ఖని, ఇందారం ఒకటవ గనిలో, ఎస్ డి ఎల్ యంత్రాలను ప్రైవేటు వారికి ఇవ్వాలని చూస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న గెలిచిన గుర్తింపు కార్మిక సంఘం ప్రేక్షక పాత్ర వహిస్తుందని, టీబీజీకేఎస్ కు చిత్తశుద్ధి ఉంటే ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పురుషులకు, మహిళలకు, సమాన వేతనాలు ఇవ్వాలని 12 గంటల పని అమలు చేయాలని చూస్తోందని దీనివలన కార్మిక వర్గం నష్టపోతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వీటిని అమలు నిలుపుదల చేయాలని టి ఎన్ టి యు సి డిమాండ్ చేస్తోందని అన్నారు. లేనియెడల అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని కొత్త కార్మికులకు వ్యతిరేకంగా, తెచ్చే చట్టాలను రద్దు చేసే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ సింగ్ తో పాటు బొల్లు మల్లయ్య , గంగాధర్ గౌడ్, గాండ్ల సదానందం, ఎండి హసన్, ఈ, శంకరయ్య, సిహెచ్ రాజలింగు, గద్దల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ప్రయివేట్ ఉద్యోగులకు పది లక్షల భీమా సౌకర్యం కల్పించాలి

**తీగల శ్రీనివాస్ రావు , మంతెన రమేష్**



మంచిర్యాల బ్యూరో, జూన్ 28, ప్రజాపాలన:మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న మెడికల్ ప్రయివేట్ ఎంప్లాయిస్ అందరికి పది లక్షల భీమా సౌకర్యం కల్పించాలని , ఇందుకు జిల్లా వైద్య శాఖ కృషి చేయాలని తెలంగాణ మెడికల్ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు , కోశాధికారి మంతెన రమేష్ లు కోరారు. ఈమేరకు మంగళవారం మంచిర్యాల జిల్లా వైద్యశాఖ అధికారి కార్యాలయంలో సుపరిండెంట్ ఈశ్వరయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రైవేట్ హాస్పిటల్స్ లో ల్యాబ్ లలో , డాయగ్నోస్టిక్ సెంటర్ లలో పనిచేసే ఉద్యోగులు సుదూర ప్రాంతాలనుండి విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందులో జిల్లా నుండి ప్రతి సంవత్సరం ఇద్దరు లేదా ముగ్గురు ప్రమాదంలో మరణిస్తున్నారని , వారి కుటుంబాలు వీధిన పడుతున్నారని పేర్కొన్నారు.

ఇటీవల బెల్లంపల్లి కి చెందిన చింతకింది బావజ్ఞ జిల్లా కేంద్రంలోని వైష్ణవి డాయాగ్నోస్టిక్ లో పనిచేస్తూ విధులలో భాగంగా బయలు దేరిన సమయంలో ఆర్ టి సి బస్ ప్రమాదంలో మరణించడం జరిగిందని గుర్తు చేశారు. ఈనేపథ్యంలో ప్రతి ప్రైవేట్ ఉద్యోగికి వారి వారి యాజమాన్యాలు ప్రతి సంవత్సరం పది లక్షల ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చేయిం చేవిదంగా చర్యలు తీసుకొని పేద కుటుంబాలకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పార్స్ ఏపీ స్టేట్ సెక్రెటరీగా కాగిత అచ్యుత్ పూలే గౌడ్ నియామకం



జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి (PARS) AP స్టేట్ సెక్రెటరీగా, కాగిత అచ్యుత్ పూలే గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివభాగ్యారావు,IRS-vrs, కాగిత అచ్యుత్ పూలే గౌడ్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఏలూరు, మచిలీపట్నం పార్లమెంట్స్ పరిధిలొ రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వారి పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కాగిత అచ్యుత్ పూలే గౌడ్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ ఏపీ ఎన్జీవో విభాగానికి సెక్రటరీగా ఎస్.తిరుపాల్ నియామకం



జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి (PARS) AP NGO విభాగానికి సెక్రటరీ గా , ఎస్.తిరుపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివభాగ్యారావు,IRS-VRS, ఎస్.తిరుపాల్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు అనంతపూర్ మరియు హిందూపూర్ పరిధిలొ రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వారి పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎస్.తిరుపాల్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## ఫీల్డ్ పేరు మీద కాలయాపన చేస్తున్న ఇరిగేషన్ డీ ఈ

### సమస్యల కొరకు వచ్చి వెనుదిరుగుతున్న రైతన్నలు




బోనకల్,జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన పనులు ఉన్నప్పుడు వాటిని తీర్చాల్సిన ఇరిగేషన్ అధికారి అవేమీ పట్టించుకోకుండా అడిగే నాథుడే లేడని,ఫీల్డ్ పేరు చెప్పి ఆఫీస్‌కు రాకుండా కాలం వెల్లదీస్తున్న సంఘటనలు మండల కేంద్రంలోచోటుచేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు ఇరిగేషన్ అధికారినీ పలు సమస్యల కోసం కలిసేందుకు వస్తె వారు కలిసే పరిస్థితి లేదనీ అసలు ఆఫీస్ కి సరిగా రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని నీటిపారుదల విభాగం సబ్ డివిజన్ ఆఫీస్ లో బాధ్యతగల ఆఫీసర్ ఎప్పుడూ కూడా ఆఫీసుకు రావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన అధికారి ఫీల్డ్ పేరుతో ఆఫీసుకు రావడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరైనా ఆఫీస్ కి అవసరం మీద వస్తే అధికారి ఫోను సైతం లిఫ్ట్ చేయడం లేదని,ఒక్కోసారి ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసుకుంటడనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు స్పందించి సమయానుకూలంగా ఆఫీస్ కు వచ్చేలా,ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**డీ ఈ వివరణ.....**

ఇదే విషయంపై నీటి పారుదల శాఖ డిఈని వివరణ కోరే ప్రయత్నం చేసేందుకు ఆఫీస్ కి వెళ్ళగా ఆయన ఆఫీసులో లేరని ఫీల్డ్ కి వెళ్లారని ఆఫీస్ సిబ్బంది తెలియజేశారు. కనీసం ఆయన ఏ ఫీల్డ్ కు వెళ్లారనే సమచారం కూడా తెలియదనీ వారు సమచారం తెలియజేశారు. అదే సమయంలొ ఫోన్ చేసినా మాత్రం అందుబాటులోకి రాలేదు,ఒక గంట సమయం తరువాత ఫోన్ ద్వార మాట్లాడిన డీఈ మాటలు వింటే నివ్వెరపోవాల్సిందే అన్ని శాఖల్లో అవినీతి జరుగుతుందని,పాలు కల్తీ కావడం లేదా అని హాస్యాస్పదంగా మాట్లాడటం జరిగింది. ఇకనైనా ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని పై అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

## 9 నెలల తరువాత రాజ్‌భవన్‌కు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటాలో కౌశిక్ రెడ్డి ఫైల్ ను తమిళసై రిజెక్ట్ చేసినప్పటి నుండి ప్రభుత్వానికి గవర్నర్ కు మధ్య గ్యాప్ ఏర్పడింది. అసెంబ్లీ సమావేశాలు సైతం గవర్నర్ ప్రసంగం లేకుండానే నిర్వహించారు. గవర్నర్ జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు కూడా ఉన్నతాధికారులు ఎవరూ హాజరు కాలేదు. ఇక సర్కార్ తీరుపై గవర్నర్ తమిళసై పలుసార్లు ఆవేదన కూడా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ మంత్రులు,నేతలు బహిరంగంగానే గవర్నర్ ను విమర్శించారు. ఇక గవర్నర్ ప్రజాసమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహిస్తుండడం కూడా టీఆర్ఎస్ నేతలకు రుచించడం లేదు.

## రేపు పదో తరగతి పరీక్షా ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో మే 23 నుంచి జూన్ 1 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. దాదాపు 5లక్షలకుపైగా విద్యార్థులు టెన్త్ ఎగ్జామ్స్ రాశారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,861 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. కరోనా వల్ల విద్యా సంవత్సరం ఆలస్యంగా ప్రారంభంకావడంతో సిలబస్ ను 70శాతానికి కుదించి క్వశ్చన్ పేపర్ తయారు చేశారు. పరీక్ష పేపర్లను 11 నుంచి 6కు తగ్గించారు.

## హెలికాప్టర్ ప్రమాదంలో నలుగురు దుర్మరణం



ముంబై, ప్రజాపాలన ప్రతినిధి: అరేబియా సముద్రంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో నలుగురు మరణించారు. ఓఎన్‌జీసీ (ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్)కు చెందిన ఒక హెలికాప్టర్.. అరేబియా సముద్రంలో ఉన్న సైట్ వద్దకు బయలు దేరిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ముంబై తీరానికి 50 నాటికన్ మైళ్ల దూరంలో ల్యాండ్ అవ్వాల్సిన రిగ్‌కు సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో ఈ హెలికాప్టర్ కూలిపోయింది. ప్రమాదం జరిగినప్పుడు హెలికాప్టర్‌లో ఆరుగురు ఓన్‌జీసీ అధికారులు ఉండగా.. ఒక కాంట్రాక్ట్ ఉద్యోగి, ఇద్దరు పైలట్లు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే దగ్గరలోని కోస్ట్‌గార్డ్ షిప్ ఘటనా స్థలానికి చేరుకుందని, మరో షిప్ ముంబై తీరం నుంచి బయలుదేరిందని సమాచారం. అయితే ఈ ప్రమాదంలో నలుగురు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. మరణించిన వారిలో ముగ్గురు ఓన్‌జీసీ అధికారులు కాగా, మరొకరు కాంట్రాక్ట్ ఉద్యోగి అని సమాచారం.

## హైదరాబాద్‌కు మోడీ.. హై సెక్యూరిటీ

(మొదటి పేజీ తరువాయి)

కార్యవర్గ సమావేశాలకు వచ్చే అతిధుల కోసం సిటీలోని టాప్ హోటల్స్ లో రూమ్స్ బ్లాక్ చేశారు. ఆయా హోటల్స్ చుట్టూ భద్రత ఏర్పాటు చేస్తున్నారు. వీఐపీలు ఉండే హోటల్స్ లో పనిచేస్తున్న వారి ఆధార్ తో పాటు ఐడీ కార్డులను పరిశీలిస్తున్నారు. వీళ్ళకి స్పెషల్ ఐడీ కార్డులు జారీ చేస్తారు. గతంలో ఏదైనా నేర చరిత్ర ఉందా అనే అంశాలను కూడా పరిశీలిస్తున్నారు. పీఎం మోడీ టూర్ సెక్యూరిటీకి సంబంధించి హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు ఎస్పీజీ బృందాలతో నిరంతరం కో ఆర్డినేట్ చేసుకుంటున్నారు.

## అమ్మా... మాకు న్యాయం మీరే చెయ్యాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనుల పోడు బూముల సమస్య పరిష్కారానికి నోచుకోకపోగా అటవీ భూములు అక్రమించుకున్నారని ఈనెల2న కోయపోచం గూడెం కు చెందిన పన్నెండు మంది గిరిజన మహిళలను అటవీ అదికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించడం రాష్ట్రంలో చర్చ నీయాంశం అయ్యింది. బెయిల్ పై వచ్చిన గిరిజనులు గిరిజన అనుబంధ సంఘాల ఆద్వర్యంలోని ఆందోళన బాట పట్టారు. ఈ క్రమంలో గవర్నర్ ను కలవడం ప్రాదాన్యత సంతరించుకుంది. అదేవిధంగా తము తరతరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములను టైగర్ జోన్ గా ప్రకటించి, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అర్ధరాత్రి మహిళలు అని చూడకుండా అరెస్ట్ చేశారని వివరించారు. పోడు భూముల సమస్యలును వెంటనే పరిష్కరించాలని గవర్నర్ కోరారు. గిరిజనుల సమస్యలు విన్న గవర్నర్ సానుకూలంగా స్పందించారని , గిరిజనుల పోడుభూముల సమస్యలు పరిస్కరానికి కృషి చేస్తానని తెలిపినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ తెలిపారు.

## ఉరివేసుకుని ఇంటర్ విద్యార్థి మృతి

రంగారెడ్డి: జిల్లాలోని కడ్తాల్ మండలం నర్లకుంట తండాలో విషాదఘటన చోటుచేసుకుంది. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థి కేతవత్ ప్రవీణ్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థి మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విద్యార్థి కుటుంబీకులు, బంధువులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# రిటైరవుతున్నా రాని ఉద్యోగాలు




చెన్నై, జూన్ 28, :అగ్నిపథ్‌పై విభిన్న ప్రచారాలు జరుగుతున్నా.. మాజీ సైనికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. ప్రైవేట్ సెక్టార్‌లో కూడా ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులను తీసుకోవడం లేదు. దేశ వ్యాప్తంగా ఈ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ప్రస్తుతం అగ్నిపథ్‌ను బీజేపీ మినహా.. మిగతా పార్టీలన్నీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యతిరేకత, నిరసనలు ఎలా ఉన్నా.. దేశంలోని 33 రాష్ట్రాలు (యూటీ)లతో కలుపుకుని 5.69 లక్షల మంది ఆర్మీ మాజీ సైనికులు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటే.. అందులో కేవలం 14,165 మందికి మాత్రమే ఎంప్లాయిమెంట్ లభించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో మాజీ సైనికులకు ప్రత్యేక కోటా ఉన్నా.. దాన్ని నింపడం లేదు. ఆ కోటాలో ఉద్యోగాలను నియమించడం లేదని స్పష్టమవుతోంది. దేశవ్యాప్తంగా మాజీ సైనికులు 26.75 లక్షల మంది ఉన్నట్లు లెక్క తేలింది. ఆర్మీ అధికారులు ఇటీవల రాష్ట్రాల వారీగా తీసిన అధికారిక సమాచారం ప్రకారం మాజీ సైనికులు 23.15 లక్షల వరకు ఉంటే.. ఆర్మీలో వివిధ విభాగాల్లో పని చేసి, పదవీ విరమణ పొందినవారు మరో 3.60 లక్షల మంది ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతానికి రిటైరైన వారిలో 21 లక్షల మంది 33 నుంచి 37 ఏండ్లలోపు ఉన్నవారేనని తెలుస్తోంది. వీరిలో వివిధ రాష్ట్రాల్లో 5.69 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. ఆర్మీలో పదవీ విరమణ పొందిన తర్వాత ప్రస్తుతం వారికి సగటున రూ.18 వేల నుంచి రూ.30 వేలలోపు పెన్షన్? వస్తుందని ఆర్మీ మాజీలు చెప్తున్నారు. మేజర్, ఆపై స్థాయిలో ఉన్నవారికి మాత్రం రూ.30 నుంచి రూ.48 వేల వరకు పెన్షన్ రూపంలో జమ అవుతోంది. దీంతో చాలామంది మాజీ సైనికుల కోటాలో పని చేసేందుకు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం ఆర్మీ నుంచి వచ్చే పెన్షన్‌తో బతుకలేకపోతున్నామంటూ ఉద్యోగాల వేటలో పడ్డారు. కానీ, వారికి ఎంప్లాయ్?మెంట్ దూరంగానే ఉంది. ఇప్పుడు ఆర్మీ మాజీల కోటాలో ఉన్న దరఖాస్తులు దేశ వ్యాప్తంగా 5.69 లక్షలుగా ఉంటే.. తెలంగాణలో 5792 మంది ఉన్నారు. వీరంతా ప్రభుత్వ ఉద్యోగాలకు అన్ని రకాల అర్హతలున్న వారే. కానీ, రాష్ట్రంలో.. దేశంలో ఏండ్ల నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేకపోవడం, వచ్చిన వాటిలో అవకాశం రావడం లేదు. అంతేకాకుండా దేశంలో ఆర్మీలో పని చేసి రిటైరైన వారిలో 21 లక్షల మంది వరకు 35 ఏండ్లలోపు వారున్నారు. తెలంగాణలో దాదాపు 8 వేల మంది ఉన్నారు. కానీ, ప్రభుత్వరంగంలో ఉద్యోగాలు రాకపోవడంతో.. ప్రైవేట్‌గా దొరికిన ఉద్యోగం చేస్తున్నారు. అత్యధికంగా సెక్యూరిటీ గార్డులుగా కొనసాగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. కొన్నేండ్ల నుంచి రూపుదిద్దుకున్న అగ్నిపథ్?ఇప్పుడు ఆర్మీ అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తోంది. దీంతో పలు రాష్ట్రాల్లో నిరసనలు చోటు చేసుకుంటున్నాయి. రైళ్లను తగులబెట్టారు. దీనిలో కుట్ర కుణాలు, రెచ్చగొట్టడం ఎలా ఉన్నా.. ఆర్మీ మాజీ ఉద్యోగుల ఉద్యోగావకాశాలను పరిశీలిస్తే అగ్నిపథ్‌పై ఆందోళనలకు బలం చేకూర్చుతున్నాయి. ఎందుకంటే కేవలం నాలుగేండ్ల సర్వీసు తర్వాత మాజీ సైనికులు అనే కోటా కోసం ఎదురుచూస్తారు. అంతేకాకుండా ఆర్మీ రిటైర్డ్స్ పెరుగుతారు. వేలల్లో ఉన్న సంఖ్య లక్షల్లోకి చేరుతోంది. దీంతో ఆర్మీ మాజీలుగా ఉండే లక్షల మంది ఉపాధి అవకాశాలు కష్టమవుతాయి. స్వయం ఉపాధి కూడా ఇబ్బందులే తెచ్చిపెట్టనుంది. రిటైర్మెంట్?బెనిఫిట్స్?కింద రూ.11 లక్షలు ఇస్తామన్నా.. వాటితో సంపూర్ణంగా వ్యాపారాలు చేయరు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించవు. అంతేకాకుండా బ్యాంకుల్లో రుణాలు కూడా ఇవ్వడం కష్టమే. ఇప్పటికే రిటైరవుతున్నవారికీ ఉపాధి లేదు. ఇలాంటి సమయంలో లక్షల మంది మాజీ సైనికులకు ఎంప్లాయిమెంట్ దొరకడం కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బీజేపీ, కాంగ్రెస్ మధ్య సోషల్ వార్



హైదరాబాద్, జూన్ 28, :సోషల్ మీడియాలో బీజేపీ దూకుడును తట్టుకునేంత స్థాయిలో టీఆర్ఎస్ క్యాంపెయిన్ ఉండడం లేదంటూ ఇటీవల పార్టీలో జరిగిన అంతర్గత చర్చల అనంతరం ఉధృతి పెరిగింది. ట్విట్టర్‌లో మాత్రమే కాక ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్ లాంటి అనేక ప్లాట్‌ఫారంలలో టీఆర్ఎస్ ప్రధాని మోడీని, బీజేపీని టార్గెట్ చేస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నది. ఎక్కడా టీఆర్ఎస్ ప్రస్తావన లేకుండా రకరకాల పేర్లతో అన్ని సెక్షన్ల ప్రజలకూ అర్థమయ్యే తీరులో మోడీ వైఫల్యాలను ఇమేజ్‌ల రూపంలో తీసుకెళ్తున్నది. గత వారం ట్విట్టర్‌లో 'బై బై మోడీ' హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్‌లో మొదటి స్థానంలోకి వచ్చింది. బీజేపీపై ప్రకటించిన యుద్ధం తాజా రాష్ట్రపతి ఎన్నికలతో మరింత ఉధృతమైంది.ఎనిమిదేళ్ళ మోడీ పాలనలో దేశం మాత్రమే కాక కొత్తగా ఏర్పడిన తెలంగాణ ఎదుర్కొన్న ఇబ్బందులు, వివక్ష, హామీలను తుంగలో తొక్కడం తదితరాలను షేర్ కార్డుల రూపంలో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నది. మోడీ తీసుకున్న నిర్ణయాలు బెడిసికొట్టడాన్ని కూడా ప్రస్తావిస్తున్నది. త్వరలో హైదరాబాద్ కేంద్రంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో దూకుడును మరింత పెంచింది. తెలంగాణలో అధికారం చేజిక్కించుకుంటామని బీజేపీ బహిరంగంగానే కామెంట్లు చేస్తుండడంతో టీఆర్ఎస్ కూడా అప్రమత్తమై సోషల్ మీడియాను మాగ్జిమమ్ స్థాయిలో వాడేస్తున్నది. మోడీ పరిపాలోని అసమర్థత, వైఫల్యాలు అంటూ నోట్ల రద్దు, కరోనా టైమ్‌లో లాక్‌డౌన్, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం, నిరుద్యోగం పెరిగిపోవడం, ఆర్థిక వృద్ధి రేటు పడిపోవడం, విదేశాల్లో భారత్ పేరు ప్రతిష్టలకు భంగం కలగడం.. ఇలాంటివన్నీ ప్రస్తావిస్తున్నది.తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందంటూ గిరిజన వర్శిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తదితరాలను ప్రస్తావిస్తున్నది. హైదరాబాద్ నగరానికి వరదలు వస్తే ఒక్క పైసా కూడా ఇవ్వని బీజేపీ హైదరాబాద్‌లో జాతీయ సమావేశాలను నిర్వహించడానికి ఎందుకు ఎంచుకున్నదని ప్రశ్నించింది. తెలంగాణకు ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారంటూ నిలదీస్తున్నది. కేంద్రానికి తెలంగాణ పన్నుల రూపంలో ఎనిమిదేండ్లలో ఇచ్చినదెంతో, తిరిగి చట్టబద్ధంగా రాష్ట్రానికి వచ్చినదెంతో లెక్కలతో సహా వివరించి అదనంగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఎక్స్ పోజ్ చేస్తున్నది. తెలంగాణ ఏర్పడిన తర్వాత మతాలకు అతీతంగా సహనంతో ఉన్న ప్రజలను ఇప్పుడు హిందు పేరుతో రెచ్చగొడుతున్న బీజేపీ రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నదని ఆరోపిస్తున్నది.భారత్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న బీజేపీని, ప్రధాని మోడీని సాగనంపకపోతే దేశానికి, ప్రజలకు ప్రశాంతత ఉండదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే గద్దె దించాల్సిందేనంటూ ప్రజల్లోకి సామాజిక మాధ్యమాల ద్వారా వివరిస్తున్నది. రైల్వే, పోర్టులు, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని 'దొంగలబండి'తో పోల్చి 'దేశాన్ని అమ్ముకునేటోళ్ళు తెలంగాణకు వస్తున్నరంట.. మన ఆస్తులను అమ్మేయగల.. బీజేపీ దొంగలతో జర జాగ్రత్త' అంటూ ప్రచారం చేస్తున్నది. డబుల్ ఇంజన్‌తో డెవలప్‌మెంట్ అని చెప్పుకుంటున్న బీజేపీ ఉత్తరప్రదేశ్‌లో మహిళలపై అత్యాచారాలు దేశంలోనే ఎక్కువగా ఉన్నాయని చెప్తున్నదిమేక్ ఇన్ ఇండియా, స్మార్ట్ సిటీ, నల్లధనం వాపస్, 10 కోట్ల ఉద్యోగాలు, రైతులకు డబుల్ ఇన్‌కం, అవినీతి నిర్మూలన, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, లోక్‌పాల్, 5 ట్రిలియన్ డాలర్ ఎకానమీ, ప్రతీ వ్యక్తి బ్యాంకు ఖాతాలో రూ. 15 లక్షల డిపాజిట్, నమామి గంగే.. ఇలాంటివన్నీ ఉత్త ముచ్చటేనని వ్యాఖ్యానిస్తూ బైబై మోడీ అనే హ్యాష్ టాగ్‌తో సోషల్ మీడియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నది. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల నాటికి మరో రూపంలో మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఫ్లెక్సీలు, బ్యానర్ల ద్వారా ప్రచారం చేసే ప్లాన్ రూపొందుతున్నది.

# ఖైరతాబాద్ మట్టి విగ్రహం సాధ్యమేనా..?

హైదరాబాద్, జూన్ 28, :హైదరాబాద్ నగరంలో పీఓపీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించొద్దని.. మట్టివిగ్రహాలనే పెట్టాలని జీహెచ్ఎంసీ అధికారులు చేపడుతున్న అవగాహన కార్యక్రమంపై ఎన్నో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఏటా భారీ సంఖ్యలో పీఓపీ విగ్రహాలను ప్రతిష్ఠిస్తుండగా.. ఈసారి నగరమంతా మట్టి విగ్రహాలనే పెట్టాలంటే వీలుకాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. పీఓపీ విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయొద్దనే కోర్టు ఆర్డర్ ఉండడంతో అధికారులు సతమతం అవుతున్నారు. వేల సంఖ్యలో విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలనే సమాలోచనలు చేస్తున్నారు. కాగా ఖైరతాబాద్ భారీ గణేశ్ విగ్రహం 50 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మానవాళి, పర్యావరణ పరిరక్షణ కోసం పీఓపీ, కెమికల్స్ రంగులతో తయారు చేసిన గణేష్ విగ్రహాలను వీడి, మట్టి విగ్రహాలనే పూజించాలన్న జీహెచ్ఎంసీ ప్రచారం ఎంత మేరకు ఫలిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఒక్కసారిగా నగరవాసుల మైండ్ సెట్ మారదన్న విషయాన్ని గుర్తించిన జీహెచ్ఎంసీ ఇప్పటికే మట్టి విగ్రహాలపై అవగాహన కార్యక్రమాలను చేపడుతూనే, మరోవైపు మట్టి విగ్రహాలను ప్రతిష్టించారదన్న విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తుంది. కానీ ఏడెనిమిది దశాబ్దాలుగా పీఓపీ, కెమికల్స్ కలర్స్ తో తయారు చేసిన విగ్రహాలను పూజించేందుకు ఎక్కువ ఆస్తి కనబరుస్తున్న నగరవాసుల్లో కొందరు జీహెచ్ఎంసీ ప్రచారాన్ని బహిరంగంగానే ఖండిస్తున్నారు. పీఓపీ, కెమికల్ రంగులతో తయారు చేసే విగ్రహాలను పూజిస్తే తప్పేముందని బహాటంగానే ప్రశ్నిస్తున్నారు.పీఓపీ, కెమికల్స్ రంగులతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, కుంటలు, బావుల్లో నిమజ్జనం చేయరాదంటూ పర్యావరణ నిపుణలు, న్యాయస్థానాలు ఏళ్లుగా చెబుతున్నా, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పాలకులు ఈ విషయంలో ప్రజలను చైతన్య వంతులను చేయలేకపోయారు. ఇందులో ప్రజల సెంటిమెంట్ పేరిట రాజకీయాలు సైతం చోటుచేసుకున్నాయి. వీటి పర్యావసానంగా గత సంవత్సరం నిమజ్జనానికి సరిగ్గా మూడు రోజుల ముందే పీఓపీ విగ్రహాలను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేయారదని, ఇందుకు జీహెచ్ఎంసీ ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని హై కోర్టు ఖరాకండింగా తేల్చి చెప్పింది. ఒకవైపు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే సమయం లేకపోవటం, మరో వైపు కోర్టును సృంతృప్తి పర్చలేకపోయిన జీహెచ్ఎంసీ అధికారులు ఆగమేఘాలపై సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. అత్యున్నత న్యాయ స్థానం కూడా ఇదే చివరి అవకాశమని, ఇకపై పీఓపీ విగ్రహాలను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేయరాదని పేర్కొంటూ 2021లో పీఓపీ విగ్రహాల నిమజ్జనానికి చిట్టచివరి అవకాశాన్నిచ్చింది.




మట్టి విగ్రహాలపై అవగాహన పెంపొందించేందుకు జీహెచ్ఎంసీ ఇటీవల జోన్ల స్థాయిలో నిర్వహించిన అవగాహన శిబిరాలకు హాజరైన పీఓపీ విగ్రహ తయారీదారులు తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఆశించిన విధంగా నగరంలో మెజార్టీ సంఖ్యలో మట్టి విగ్రహాలు వెలుస్తాయా? లేక మళ్లీ పీఓపీ విగ్రహాలే ప్రతిష్టాపన అవుతాయా? అన్నది వేచి చూడాలి.వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ అనేది కొద్దేళ్లుగా మహానగరంలో స్టేటస్ సింబల్‌గా మారిందన్న విమర్శలున్నాయి. ఎంత ఎత్తైన విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నాం, ఎంత గ్రాండ్ గా సందడి చేస్తున్నామన్నదే ముఖ్యంగా మారిపోయింది. ఒక క్రమంలో వినాయక చవితి ఉత్సవాలకు చందాలు వసూలు చేయుటం కొన్ని సందర్భాల్లో సామాన్య ప్రజానీకాన్ని సైతం ఇబ్బందులకు గురి చేయటంతో చందా కోసం బలవంతం చేయరాదన్న నిబందనను సైతం పోలీసులు తెరపైకి తెచ్చారు. కానీ నేటికీ కొందరికి వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ అనేది బిజినెస్‌గా మారిపోయిందన్న విమర్శలు లేకపోలేవు. ప్రకృతిని సైతం దైవంగా ఆరాధించే అతి గొప్ప సాంప్రదాయంలో ప్రకృతిని ధ్వంసం చేసేందుకు దైవ పూజను కారణంగా చూపటంపై అందరూ ఏకీభవించటం లేదు. కానీ మట్టి విగ్రహాలను పూజిస్తే భావితరాలకు అందించాల్సిన జల వనరులు సేఫ్టీగా ఉంటాయన్నది పర్యావరణ ప్రియుల వాదన. కొందరు భారీ ఎత్తున విగ్రహాలను ఏర్పాటు చేసి, పెద్ద క్రేన్లతో ఆ విగ్రహాలను భారీ వాహనాలపై తెచ్చి నిమజ్జనం చేస్తుంటారు. మరి కొందరు ఇంట్లో ప్రతిష్టించుకున్న మట్టి విగ్రహాలను, నెత్తినెత్తుకుని తమ భక్తి శ్రద్దలను చాటుకుంటారు. ఎవరెలా ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారన్న విషయాన్ని పక్కన బెడితే మానవాళి, పర్యావరణకు ఎలాంటి ముప్పు కలగకుండా నిర్వహిస్తున్నారన్నదే ప్రధానం.

# సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో బ్యాటరీ కారు




హైదరాబాద్/సికింద్రాబాద్/అడ్డగుట్ట: ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉచిత ప్రయాణం కోసం బ్యాటరీ కారును ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్ 10వ నెంబర్ ప్లాట్‌ఫాంపై సికింద్రాబాద్ రైల్వే డీఆర్ఎం ఏకే గుప్తా, ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ యాదగిరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ బ్యాటరీ కారు 1 నుంచి 10 ప్లాట్‌ఫాంలలో ప్రతీ రోజు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. సికింద్రాబాద్‌లో రైలు దిగిన వృద్ధులు, దివ్యాంగులు, పిల్లలకు ప్రా?ధాన్యత ఇస్తూ ప్రయాణికులను నేరుగా స్టేషన్ బయటే దింపేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ వెంకన్న, డీసీఎం రైల్వే అధికారి బసవరాజు, ఏడీఆర్ఎం ఆర్టీసీ డివిజనల్ మేనేజర్(సికింద్రాబాద్) ఆపర్ణ కల్యాణి, డిపో మేనేజర్లు లక్ష్మి, సుధాకర్, రామ్మోహన్ యేసులతోపాటు ఆర్టీసీ, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 29, జూన్ 2022

## ‘ధరణి’తో తీరే సమస్యలు కావు!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల విషయంలో ఎన్నో వాగ్దానాలు చేసింది. అసెంబ్లీలో చాలా ప్రకటనలు చేసింది. కానీ ఏ ఒక్కటీ అమలుకు నోచుకోలేదు. ‘ధరణి’ వల్ల బాధితులందరికి ఉపశమనం దొరుకుంతుందని భావించారు. కానీ 2019లో చేర్చబడియున్న రికార్డుల ఆధారంగా ప్రతి రైతు తన భూమిని అమ్ముకోవచ్చు లేదా కొనుగోలు చేసుకోవచ్చు. రికార్డులో నమోదు కాబడిన విస్తీర్ణాలను యథావిధిగా కొనసాగించటం వలన ఎన్నో పొరపాట్లు ఉన్నప్పటికినీ, అలాగే కొనసాగుతూ వస్తున్నందున రైతుల కష్టాలు అలాగే ఉండిపోయాయి. అయినప్పటికినీ మ్యుటేషన్స్, వారసత్వ హక్కులు, దాన పత్రాలు, విల్‌డీడ్‌ల పనులకు ఎకరా ఒక్కంటికి రెవెన్యూ శాఖకు సర్వీసు ఫీజుగా రూ.2,750, పోస్టల్ చార్జీలు రూ.300, మార్కెటు విలువ ఆధారంగా 7.5 శాతం స్థానిక సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వసూలు చేస్తుంది. ఈ రెండు శాఖల వసూళ్ళకు ఏ నిరసన లేకుండా చెల్లించటం ప్రజలకు అలవాటుగా మారింది. వ్యవసాయ పొలాలు జాయింట్ రిజిస్ట్రారు, తహాశీల్దారు వద్దబీ ప్లాట్లు, వ్యవసాయేతర భూముల కొనుగోళ్ల లావాదేవీలు సబ్ రిజిస్ట్రారు వద్ద జరుగుతున్నాయి. గతంలో జరిగే పనుల కంటే ఇప్పుడు బాగా జరిగిపోతున్నాయనే భ్రమలో జనం ఉన్నారు. ఇదివరకు ఉన్న అవకతవకలు లేవనుకుంటున్నారు. ప్రభుత్వం అంతా సక్రమంగానే జరుగుతున్నాయని చెప్పుకుంటుంది. వీఅర్‌వోలను, మధ్యలోని ఆర్డివోలను, జాయింట్ కలెక్టర్ల వ్యవస్థను రద్దు చేసారు. ప్రస్తుతం భూమి యాజమాన్య పద్ధతులు లావాదేవీల వ్యవహారాలు మారిపోయాయి. అంటే కొనుగోలు చేసిన వ్యక్తికి గంటలో ప్రొసీడింగ్స్, వారం రోజుల్లో పాస్ బుక్ చేతికందుతుంది. ఏది ఏమైనా ఈ పనులు బాగానే జరిగిపోతున్నట్లుగా భావిస్తున్నాం. అమ్మిన వ్యక్తి, కొనుగోలు చేసిన వ్యక్తికి అన్ని కాగితాలు అందించినట్లుగా చెప్తారు. వచ్చిన చిక్కల్లా కొనుగోలు చేసిన వ్యక్తికి అన్ని తెలియపరచడు. ఏ లోసుగులున్నా వివరించడు. కొనుగోలు చేసిన వ్యక్తి భూమి దగ్గరకు వెళ్ళగానే అందులో కొంత ప్రభుత్వ భూమి, కొంత అటవీ భూమి, సీలింగ్ భూమి, కొన్ని ప్రక్క సర్వే నెంబరు పట్టాగా నమోదు అవుతుంది. ఇలాంటి మోసాలు కోకొల్లలుగా ఉన్నాయి. 2019కి ముందు ఈ సమస్యకు పరిష్కార మార్గాలు ఆర్.డి.ఓ లేదా సబ్‌డివిజనల్ మెజిస్ట్రేటు లేదా జాయింట్ కలెక్టర్ల వద్ద లభించేవి. ఇప్పుడు మీ సమస్యకు మీరే బాధ్యులు కాబట్టి మీకు దగ్గరలోని సివిల్ కోర్టుకు వెళ్ళమంటూ ఓ దబాయింపుతో కూడుకున్న ఉచిత సలహాను కూడా అసెంబ్లీలో ప్రకటించారు. ‘ధరణి’కి ముందు ఆర్.వో.ఆర్, టెనెన్సీ కేసులు, ఇనాం కేసులు, కొన్ని సర్వే సంబంధింత కేసులు మొత్తం కలిపి 16,500 కేసులు తహాశీల్దారు, ఆర్.డి.ఓ, జాయింట్ కలెక్టర్ల వద్ద పెండింగులో ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి తాత్కాలిక ప్రాతిపదికన ఒక ట్రిబ్యునలుని అయితే వేసారు. అన్ని అధికారాలు కలెక్టర్‌గారికి ఇచ్చారు. ఆ కేసులన్ని పరిష్కరించడానికి నెల రోజుల గడువు ఇచ్చారు. కలెక్టర్‌గారు ట్రిబ్యునల్ అధికారి స్థాయిలో వారి పరిధిలోని మండల తహాశీల్దారులకు ఇస్తూ ఈ కేసులను ఒక నెల రోజుల గడువు లోపల ఎదోఒకటి రాసి పంపమని ఆదేశించారు. ఇక తప్పని పరిస్థితుల్లో ఒక్కో తహాశీల్దారు వారికి పరిచయమున్న లాయర్లను, మాజీ రెవెన్యూ అధికారులను సంప్రదిందించి తీర్పులు రాసి కలెక్టరుకు పంపారు. ఇచ్చిన తీర్పులలో కొన్ని సరైన రికార్డులు దాఖలు చేయలేదు కావున తిరస్కరిస్తున్నామంటూ, మరికొన్ని ఇందులో సంక్లిష్టమయిన అంశాలున్నాయి కాబట్టి మీరు సివిల్ కోర్టుకు వెళ్ళమంటూ ట్రిబ్యునల్ అర్డర్లను ఫైనల్‌గా నిర్ణయించారు. అన్నీ ఏకపక్ష తీర్పులే. చట్టాలు, కోర్టుల పద్ధతులను పాటించకుండా ఇదే ఫైనల్ అంటే ఇదెక్కడి న్యాయం. ట్రిబ్యుల్ ఆర్డరు కాపీలు చేతికందగానే అసంతృప్తిగా ఉన్న రైతులు కొందరు పైకోర్టును ఆశ్రయించారు. ఈ ఆర్డర్లను చూసిన హైకోర్టు ధర్మాసనం ఇవేం ఆర్డర్లు మీరు కలెక్టర్లేనా? ఇరు పక్షాలకు నోటీసులు ఇవ్వకుండా నిర్ణయించడానికి మీరెవరు? అంటూ అసహానాన్ని వ్యక్తపరిచింది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని భూములన్నీ ఒక్క ఇంచు కూడా వదలకుండా సర్వే చేపడతాం, భూమి లెక్కలు తేల్చి రైతుబిడ్డలందరికీ వారి పాస్ పుస్తకం ప్రకారంగా లెక్క అప్పజెపుతాం అని హామీ ఇచ్చింది. కానీ అది ఇప్పటి పరిస్థితిలో జరిగేటట్లు కనపడటం లేదు. ‘ధరణి’లోని తప్పులను సరిదిద్దాలంటే 2019 నాటి పహాణీ కాపీని ప్రింట్ తీసి గ్రామాలకు వెళ్ళి గతంలో రెవెన్యూ సదస్సుల మాదిరి గ్రామ చావిడీ వద్ద కూర్చొని కచ్చా పహాణీని గ్రామస్థుల ముందు చదివి, వినిపించి సరిచేసినట్లయితే ఎనభై అయిదు శాతం పేర్లు, విస్తీర్ణాల సమస్యలు సరిచేయబడేవి. కాని ఇప్పుడు వీఆర్‌వోలు లేరు. మండల సర్వేయర్లు లేరు. ఇక ఈ పని కూడా జరగదని తేలిపోయింది. ప్రభుత్వం చాలా రోజులుగా ఊరిస్తున్నది, త్వరలో ధరణిలో కొన్ని మాడ్యూల్స్, ఆప్షన్స్ రాబోతున్నాయి అని చెపుతూనే ఉంది. తక్షణ సమస్యల వెసులుబాటుకు మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాట్కెంది. పరిష్కార మార్గాలకు ధరణి ద్వారా మార్గం సుగమమైనట్లు సిఫారసులు వచ్చేసాయి అంటూ పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి, ఆచరణలో ఇంత వరకు ఎలాంటి పనులు ముందుకు వెల్లడం లేదు. కానీ పరిష్కార మార్గాలు వచ్చేట్టుగా కూడా లేదు. బిహారు రాష్ట్రం తన రాష్ట్ర ప్రజానీకానికి ఒక మంచి కానుక ఇచ్చింది. అది ‘బిహారు ల్యాండ్ ట్రిబ్యునల్ చట్టం’. ఇవి అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పాట్కెనాయి, ప్రధాన కార్యాలయం పాట్నాలో ఉంటుంది. భూ సమస్యల పరిష్కారాలన్నిటికీ అక్కడ నిర్దిష్టమైన సమయం కేటాయించబడి ఉంది. అంటే కిందిస్థాయి అధికారి (తహాశీల్దార్)గారి ఆర్డరుపై ఫిర్యాదులకు తొంబ్కై రోజుల గడువు లోపల జిల్లా స్థాయిలోని ల్యాండ్ ట్రిబ్యునల్‌ను సంప్రదించవచ్చు. ఈ ట్రిబ్యునల్స్ కూడా తొంభై రోజుల వ్యవధిలో సమస్యకు పరిష్కారం చూపుతున్నాయి. అక్కడ పరిష్కారం కాని పక్షంలో రాష్ట్ర స్థాయికి వెళ్ళవచ్చు. నిజానికి బిహారు అనగానే ఇష్టారాజ్యంగా పాలన ఉంటుందనే అవగాహన మాత్రమే ఉంది కానీ, ఈ రాష్ట్రంలోని ట్రిబ్యునల్ వ్యవస్థ విజయవంతంగా నడుస్తుంది. బిహారులో ప్రజల సమస్యలు సులువుగా పరిష్కారమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం కూడా బిహారు తరహాలో శాశ్వత ల్యాండ్ ట్రిబ్యునల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. రైతుల భూ సమస్యలకు దారి చూపేందుకు ఇప్పుడు ఇలాంటి ఒక విస్తృత స్థాయి వేదిక అత్యవసరం. అన్ని పాత జిల్లాల కలెక్టరు కార్యాలయాలన్నీ జిల్లాలుగా విడిపోవడంతో బోసిపోతున్నాయి. వీటిని ప్రభుత్వం ఉపయోగించుకోవచ్చు. అక్కడ కొన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి బిహారు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని ఒక చ్కెర్మన్‌ను, ఒక మెంబరును, ఇద్దరు ముగ్గురు దిగువ స్థాయి సిబ్బందిని ఇస్తే చాలు, చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి అవసరం, సంకల్పసిద్ధి ఇంకా ముఖ్యం. ‘ధరణి’తో ఒకటీ అరా మంచి జరుగుతున్నా, చాలా సమస్యలున్నాయి. ముందు ముందు ఇవి అసంఖ్యాకంగా పెరిగే ప్రమాదం ఉంది. భూమి ఉన్నంత వరకు సమస్యల కొలిమి రాజుకుంటూనే ఉంటుంది. అందుకే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఇద్దరు పై అధికారులను తొలగించడం బాధ్యతలను విస్మరించడమే అవుతుంది. అందుకే తక్షణ కర్తవ్యంగా తెలంగాణకు శాశ్వత ప్రాతిపాదికన తెలంగాణ ల్యాండ్ ట్రిబ్యునల్ ఏర్పాటు అవసరం ఉంది. ప్రస్తుతానికి తాత్కాలికంగా ఆర్డిఓ జాయింట్ కలెక్టరు వ్యవస్థను పునరుద్ధరించాలి. ఈ రెండూ విస్మరించిన పక్షంలో ఇటు రైతులు నష్టపోతారు, అటు ప్రభుత్వానికీ మంచిదికాదు. అందుకే తెలంగాణ ల్యాండ్ ట్రిబ్యునళ్ళను శాశ్వత ప్రాతిపాదికన ఏర్పాటు చేయండి. దీనివల్ల రైతుకు, ప్రతి పట్టాదారుకు న్యాయం జరుగుతుంది. బిహారు మోడల్ పరిశీలన కోసం తెలంగాణ నుంచి ఒక బృందం వెళ్ళి కొంత పరిశీలన చేసి వచ్చిన తర్వాతే ఈ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. ఇది తెలంగాణ ప్రభుత్వానికి కూడా మేలు చేస్తుంది.

## మరో సువర్ణ ఘట్టం ముర్ము భారతం



భారత సార్వభౌమాధినేతగా ఒక ఆదివాసీ మహిళ చరిత్ర కెక్కనున్నారు. 2022 జూలై 25న 15వ భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయం ఆ రోజున ప్రారంభం కానున్నది. ద్రౌపది ముర్ము ఆదివాసీల్లో సంతాలీ తెగకు చెందినవారు. నిత్యపేదరికంలోనూ, ఫీజులు కట్టలేని స్థితిలో, సామాజిక సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకుంటూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యాధికురాలు. ఆమెను ఎవరూ చేయిపట్టి నడిపించలేదు. తండ్రి, ఇద్దరు సోదరులు చదువుకున్నవారు కూడా కాదు. వివాహమైన తర్వాత కూడా భర్తను ఒప్పించి ఆమె సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టీచర్‌గా ఉద్యోగం చేశారు. మంచి టీచర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆమె బోధించిన సబ్జెక్ట్‌లో విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకునేవారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. భారతీయ జనతా పార్టీ ఒకప్పుడు బలంగా లేని ఒడిషాలో ఆ పార్టీని నేటి స్థితికి తీసుకువచ్చిన వారిలో ఆమె అగ్రగణ్యురాలు. కౌన్సిలర్‌గా రెండుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. రెండుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. 9 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఉత్తమ శాసన సభ్యురాలిగా పురస్కారం పొందారు. ఒడిషాలో నాలుగు మంత్రిత్వ శాఖల్ని సమర్థంగా నిర్వహించారు. భర్త, ఇద్దరు కుమారులను కోల్పోయి కృంగిపోయినా కోలుకుని తిరిగి ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. ఆధ్యాత్మికత, ప్రజాసేవా తత్పరతే ఆమెకు సాంత్వన చేకూర్చాయి.జీవితంలో పదవుల కన్నా ప్రమాణాలు శాశ్వతమన్న ఒక ఉన్నత స్థాయి ఆలోచనా విధానాన్ని ద్రౌపది ముర్ము ఏర్పర్చుకున్నారు. ఏనాడూ ఆమె పదవులకోసం వెంపర్లాడలేదు. ఢిల్లీ వచ్చి నేతలను కలుసుకుని తనకు ఫలానా పదవి ఇవ్వమని కోరుకోలేదు. అయితే ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కాని, ఆయన సారథ్యంలో పనిచేసే వారికి గానీ నాయకుల గుణగణాలను గురించి ఎవరూ చెప్పనవసరం లేదు. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీ ప్రయోజనాలు, సమాజంలో నేతల ప్రాధాన్యత, వివిధ వర్గాలకు కల్పించాల్సిన ప్రాధాన్యం దృష్ట్యా దీర్ఘకాలిక దృష్టిలో యోచించి తీసుకుంటారు. ఎక్కడో ఒడిషాలో తనకు లభించిన పదవికి న్యాయం చేస్తూ పార్టీకోసం పనిచేస్తున్న ద్రౌపది ముర్మువంటి ఆదివాసీ మహిళ గురించి ఆయన ఏనాడో ఆలోచించారు. తాను అధికారంలోకి రాగానే 2015లో ఆమెను జార?ండ్ గవర్నర్‌గా నియమించారు. గత ఏడాది ముర్ము పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత ఆమెను పార్టీలో ఏ పదవిలోనూ నియమించలేదు. సరిగ్గా ఏడాది తర్వాత ఆమె పేరును భారత రాజ్యాంగంలో అత్యంత ఉన్నతమైన రాష్ట్రపతి పదవికి పరిగణనలోకి తీసుకున్నారు.దేశంలో విస్మృత వర్గాలకు న్యాయం జరగదేమో అనుకుంటున్న సమయంలో ఆ వర్గాలకు చెందిన ఒక మహిళకు ఈ అత్యున్నత పదవి కల్పించడం ఒక అసాధారణమైన నిర్ణయం. సమాజంలో అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలన్న దీనదయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాన్ని ఔదలదాల్చిన నాయకుడు ప్రధాని మోదీ. ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా ఎంపిక చేయడం ద్వారా ప్రపంచానికి ఆయన ఒక సందేశం పంపారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ఆదివాసీలు సైతం స్వయం కృషితో ఉన్నత స్థాయికి ఎదిగే వాతావరణం ఉన్నదనే సత్యాన్ని ప్రపంచ ప్రజలకు ఆయన నిరూపించారు.ద్రౌపది ముర్ముకు ముందు దళిత నేత అయిన రాంనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా ఎంచుకున్నప్పుడు కూడా మోదీ ఇదే విధంగా ఆలోచించారు. దళితుల్లో అత్యంత వెనుకబడిన, సమాజంలో అస్పృశ్యులుగా పరిగణించే కోరిలకు చెందిన రాంనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా నియమించడంలో మోదీ ప్రధాన పాత్ర పోషించారు. జీవితంలో ఎన్నో మెట్లు అతికష్టమ్మీద పైకి ఎక్కి న్యాయశాస్త్రం చదివి, సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేస్తూనే బిజెపి పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న కోవింద్ ఆయన దృష్టిలో ఉన్నారు. బిజెపి అప్పటికే ఆయనను రెండుసార్లు రాజ్యసభకు పంపింది. మోదీ కేంద్రంలో పగ్గాలు చేపట్టగానే రాంనాథ్ కోవింద్‌ను బిహార్ గవర్నర్‌గా నియమించారు. ఆ తర్వాత రాష్ట్రపతి పదవికి ఆయన పేరును ప్రతిపాదించారు. మోదీ తీసుకున్న ఈ నిర్ణయం ఉత్తరప్రదేశ్‌లోనూ, దేశంలోనూ దళితుల్లోనూ, దళితుల్లో ఇంకా అట్టడుగు స్థాయిలో ఉంటూ అనేక అవమానాలకు గురవుతున్న వారిలో కలకలం రేపింది. రాజకీయాలంటే ఓటు బ్యాంకులని, కులతత్వ పార్టీలని నెలకొన్న అభిప్రాయం వారిలో దూరమైంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న వెంకయ్యనాయుడు అత్యంత ప్రతిభావంతుడైన నాయకుడనడంలో సందేహం లేదు. అందుకే పార్టీ ఆయనకు అన్ని విధాలా అంచెలంచెలుగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించింది. ఎమ్మెల్యే నుంచి కేంద్రమంత్రి దాకా ఎదిగారు. ఆడ్వాణీ, వాజపేయి సభలకు పోస్టర్లు వేసిన స్థాయి నుంచి వారి మధ్యన కూర్చునే పార్టీ జాతీయ అధ్యక్షుడి వరకూ ఆయనకు అనేక పార్టీ పదవుల్లో అవకాశం లభించింది. వాజపేయి హయాంలో గ్రామీణాభివృద్ధి మంత్రిగా ఉండి గ్రామీణ సడక్ యోజనకు రూపకల్పన చేశారు. మోదీ హయాంలో పట్టణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, గృహ నిర్మాణం, సమాచార ప్రసార శాఖల్లో కేబినెట్ మంత్రిగా ఉన్నారు. బిజెపిలో ఏ నాయకుడికీ దక్కని విధంగా ఆయనను నాలుగుసార్లు ఇతర రాష్ట్రాల నుంచి రాజ్యసభకు ఎన్నుకున్నారు. చివరకు దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన ఉపరాష్ట్రపతి పదవిని కల్పించారు. రాజ్యసభ చైర్మన్‌గా ఆయన తన సమర్థతను నిరూపించుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వెంకయ్య సన్నిహితుడే. అయితే రాష్ట్రపతి పదవి విషయంలో మోదీ తన వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, అభిమానాలకు అతీతంగా, సమాజ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించి ఆదివాసీలకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని వెంకయ్య నాయుడు సైతం హర్షించారు. ద్రౌపది ముర్మును సాదరంగా ఇంటికి ఆహ్వానించి ఆమెను మనసారా అభినందించారు. దేశ రాజకీయాల్లో వెంకయ్య ఒక విశిష్టమైన వ్యక్తి. పార్టీ ఉనికిలో లేనప్పుడు కూడా ఆయన వక్తగా, అధికార ప్రతినిధిగా, సమర్థుడైన నిర్వాహకుడుగా పేరుతెచ్చుకోవడం నాకు అనుభవం ఉన్నది. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడుగా ప్రతివక్షాలను చీల్చిచెండాడిన వెంకయ్య అనేక సార్లు తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. తన స్వంత రాష్ట్ర ప్రయోజనాలను ఆయన ఏనాడూ విస్మరించలేదు. రాష్ట్ర విభజన సమయంలో ఆయన రాజ్యసభలో అరివీర భయంకరుడుగా పోరాడి అనేక ప్రయోజనాలు సాధించారు. ఇవాళ లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే దాని వెనుక వెంకయ్య నిర్విరామ కృషి ఉందనే విషయాన్ని ఎవరూ కాదనలేరు. కాల ప్రవాహంలో వాజపేయి, ఆడ్వాణీ, ప్రమోద్ మహాజన్, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి హేమాహేమీలు కొట్టుకుపోకుండా తట్టుకుని రాజకీయాల్లో తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకుని పార్టీకి మూల స్తంభాలుగా నిలిచారు. వెంకయ్య నాయుడు కూడా వారితో పాటు సమకాలీన భారత చరిత్రలో తనదైన ఘట్టాన్ని లిఖించారని సగర్వంగా చెప్పుకోవచ్చు.

## తుపాకి నీడలో అమెరికా

ఇంకా నాగరిక విలువలూ, ప్రజాస్వామిక విలువలూ పూర్తిగా వికసించని మూడు శతాబ్దాలనాడు అంటిన తుపాకి సంస్కృతి చీడను అమెరికా సమాజం ఇప్పటికీ వదుల్చుకోలేకపోతున్నదని గురువారం అక్కడ జరిగిన రెండు భిన్న పరిణామాలు వెల్లడిస్తున్నాయి. ఈమధ్యకాలంలో వరసగా టెక్సాస్, న్యూయార్క్, కాలిఫోర్నియా తదితర ప్రాంతాల్లో ఉన్మాదుల తుపాకి గుళ్లకు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయాక అమెరికన్ కాంగ్రెస్ ఈ సంస్కృతిని నియంత్రించడానికి నడుం బిగించింది. తుపాకి పరిశ్రమల లాబీకి అండదండలందించే రిపబ్లికన్ పార్టీకి చెందిన సెనెటర్లను సైతం ఈ ఉదంతాలు పునరాలోచింపజే సిన పర్యవసానంగా గురువారం రాత్రి సెనేట్ 65–33 వోట్ల తేడాతో తుపాకుల లభ్యతను కఠినం చేసే బిల్లును ఆమోదించింది. అదే రోజు మధ్యాహ్నం తుపాకి నియంత్రణకు న్యూయర్క్ రాష్ట్రం 109 ఏళ్లక్రితం తీసుకొచ్చిన చట్టం చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. బహిరంగ ప్రదేశాల్లో మారణాయుధాలు ధరించి తిరగడం అమెరికన్ పౌరుల హక్కని తేల్చిచెప్పింది. ఈ తీర్పు ఇంగిత జ్ఞానానికీ, రాజ్యాంగ విలువలకూ గొడ్డలిపెట్టని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సరిగానే వ్యాఖ్యానించారు. ఈమధ్య బఫెలోలో జరిగిన హత్యాకాండకు పదిమంది పౌరులు బలయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా తుపాకుల బెడదను మరింత పెంచగల ఈ తీర్పునివ్వడానికి న్యాయమూర్తులు వెనకాడలేదు. వాస్తవానికి న్యూయార్క్ తుపాకి నియంత్రణ చట్టం అంత కఠినమైనదేమీ కాదు. మారణాయుధాలు దగ్గర ఉంచుకుంటామనేవారు అందుకు గల కారణాలు వివరించాలి. అవి సంతృప్తికరమైతే లైసెన్సు మంజూరు చేస్తారు. కానీ ఇలా షరతు విధించడం పౌరుల హక్కులను హరించడవే అంటున్నది సుప్రీంకోర్టు. గడపదాటి బయటి కెళ్లే ప్రతి ఒక్కరివద్దా ఆత్మరక్షణ కోసం మారణాయుధం ఉండాల్సిందేనని చెబుతున్నది. అందుకు రెండో రాజ్యాంగ సవరణను చూపుతున్నా దాన్ని న్యాయమూర్తులు సక్రమంగా అవగాహన చేసుకోలేదన్నది న్యాయ కోవిదుల వాదన. వరదలూ, తుపానులూ, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల ముందు ఎటూ మనిషి నిస్స హాయంగా తలవంచక తప్పడంలేదు. అమెరికాలో తుపాకి సంస్కృతి కూడా ఈమాదిరి వైపరీత్యం గానే పరిణమించింది. మొత్తం 19 రాష్ట్రాలు, వాషింగ్టన్‌లలో ఏదోమేరకు తుపాకి నియంత్రణ చట్టాలున్నాయి. కానీ అవి పెద్దగా అక్కరకు వచ్చిన దాఖలాలు లేవు. అయినా కూడా రాలిపడు తున్న అమాయక ప్రాణాలకు కాదు... ఉన్మాదుల హక్కుకే విలువ అధికమన్నట్టు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో న్యూయార్క్‌లోనూ, అదే మాదిరి చట్టాలు అమల్లో ఉన్న కాలిఫోర్నియా, హవాయి, మసాచూసెట్స్, న్యూజెర్సీ తదితర రాష్ట్రాల్లోనూ మారణా యుధాలు విచ్చలవిడిగా పెరిగే ప్రమాదం ఉంటుంది. తాజాగా అమెరికన్ సెనేట్ ఆమోదించిన బిల్లు కూడా ఏమంత సమర్థవంతమైనది కాదు. అది డెమొక్రాట్లు ఆశించిన స్థాయి బిల్లు కాదు. రిపబ్లికన్‌లలో కొందరి ఆమోదమైనా పొందడం కోసం డెమొక్రాట్లు రాజీ పడి చేసిన మార్పుల పర్యవసానంగా రూపొందిన బిల్లు. మరో వారం పదిరోజుల్లో డెమొక్రాట్ల ప్రాబల్యం అధికంగా ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లు ఆమోదం పొందితే చట్టమవుతుంది. అయితే సుప్రీంకోర్టు తాజా తీర్పు ప్రభావం ఆ చట్టంపై ఏమేరకుంటుందో చూడాల్సి ఉంది. ప్రమాదకరమైన వ్యక్తుల చేతుల్లోకి మారణాయుధాలు పోకుండా ప్రయత్నించే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలివ్వాలని సెనేట్ ఆమోదించిన బిల్లు ప్రతిపాదిస్తోంది. విద్యాసంస్థల భద్రతకూ, మానసిక వ్యాధులను అరికట్టడానికీ రాష్ట్రాలకు వందలకోట్ల డాలర్ల అదనపు నిధులివ్వడానికి వీలుకల్పిస్తోంది. అలాగే 21 ఏళ్లలోపువారికి మారణాయుధాల లభ్యత కఠినతరం చేస్తోంది. అలాంటివారి గత చరిత్రనూ, వారి మానసిక ఆరోగ్యాన్నీ మారణాయుధాల విక్రేత పోలీసుల సాయంతో తెలుసుకోవాల్సి ఉంటుంది. మూడురోజులపాటు జరిగే ఈ ప్రక్రియలో అనుమానాస్పద అంశాలు కనిపిస్తే రెండో దశ తనిఖీ ఉంటుంది. అది పదిరోజులపాటు సాగుతుంది. అసలు మారణాయుధాల కొనుగోలుకు ఇప్పుడున్న కనిష్ఠ వయసు అర్హతను 18 నుంచి 21కి మార్చాలన్న డెమొక్రాట్ల ప్రతిపాదనకు రిపబ్లికన్‌లు అంగీకరించలేదు. సాధారణ పౌరులకు తుపాకులు దక్క నీయకుండా ఏం చేయాలన్న ఆలోచనకు బదులు వాటి పేరుతో విద్యాసంస్థలకూ, ఆసుపత్రులకూ కోట్లాది డాలర్లు దక్కేలా చేయడం వల్ల ఒరిగేదేమిటో అంతుబట్టదు. పైకి ప్రజాస్వామ్య దేశంగా కనబడే అమెరికాలో తుపాకుల తయారీ యాజమాన్యాల నేతృత్వంలోని నేషనల్ రైఫిల్స్ అసోసియేషన్(ఎన్‌ఆర్‌ఏ) సమాజాన్ని శాసిస్తున్నది. తుపాకి కలిగి ఉండటం ఒక హోదాకు చిహ్నమనీ, అది లేకపోతే ఆత్మరక్షణ అసాధ్యమనీ పౌరులకు భ్రమలు కల్పించడంలో అది ఎన్నడో విజయం సాధించింది. రెండు ప్రధాన పార్టీల్లోనూ ఎన్‌ఆర్‌ఏ లాబీలు పనిచేస్తుంటాయి. కాకపోతే రిపబ్లికన్‌లతో పోలిస్తే డెమొక్రాట్లు కాస్త నయం. 2020లో తుపాకులకు 45,222 మంది మరణించారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో మూకుమ్మడి హత్యా కాండలు మొదలుకొని ఆత్మహత్యల వరకూ అన్నీ ఉన్నాయి. తుపాకి నీడన బతుకీడ్చే దుస్థితినుంచి సాధ్యమైనంత త్వరగా అమెరికా బయటపడాలని, బైడెన్ ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టం ఆ దిశగా ఒక మంచి ప్రారంభమవుతుందని ఆశించాలి.

# మధిర మున్సిపాలిటీలో జూలై 1 నుండి ప్లాస్టిక్ నిషేధం

మధిర జూన్ 28 :మంగళవారం నాడు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో జూలై 1 నుంచి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నిషేధం ఉంటుందనిరాష్ట్రంలో పల్చటి ప్లాస్టిక్ నిషేధం1 నుంచి అమల్లోకి.. ఉత్తర్వుల జారీ120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్నవి వాడొద్దుదుకాణాల్లో ఇస్తే రూ.5 వేల వరకు జరిమానావాడి పడేసే వారికీ గరిష్ఠంగా రూ.500 విధింపురాష్ట్రంలో జులై ఒకటో తేదీ నుంచి ఒకసారి వాడి పారేసే పల్చటి 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం) ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నట్లు పురపాలకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో దీన్ని అమలు చేయాలని పురపాలకశాఖ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ గురువారం ఆదేశించారు. తయారీ, సరఫరా, విక్రయం, వినియోగంపై నిషేధం అమల్లో ఉంటుందన్నారు. నిషేధం అమలుకు కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఆ వివరాలు..నిషేధంపై విస్తృత ప్రచారం కల్పించాలి. పటిష్ఠ అమలుకు టాస్క్‌ఫోర్స్‌కమిటీలను ఏర్పాటు చేయాలి.నిబంధనలు అతిక్రమించేవారి నుంచి జరిమానా వసూలు.జలవనరులు, ప్రధాన డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాల పూర్తి తొలగింపు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రచార బోర్డుల ఏర్పాటు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై విస్తృత ప్రచారం కల్పించడం.. అవగాహన కల్పన.దుకాణాల్లో వస్త్ర సంచులను ప్రోత్సహించాలి. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా వాటి పంపిణీకి చర్యలు తీసుకోవాలి.నిషేధం అమలుపై ప్రతి పురపాలక సంఘం వారం వారం నివేదిక పంపాలి. నిబంధనలు అతిక్రమించినవారి నుంచి జరిమానాలు వసూలు చేయాలి.దుకాణాల్లో మొదటిసారి పట్టుబడితే రూ.2500 నుంచి రూ.5000 దాకా జరిమానా విధించాలి.నిషేధించిన ప్లాస్టిక్ బ్యాగులను ఎక్కడపడితే అక్కడ పారేసే వ్యక్తులపై రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానా.టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఇలామున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఇద్దరు, పోలీస్ కానిస్టేబుల్‌తో కూడిన టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటవుతాయి. వీటికి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడంతో పాటు వారంలో కనీసం రెండుసార్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి అతిక్రమణదారులపై చర్యలు తీసుకుంటాయి.లివ్యాపారస్తులు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుతున్నామని మధిర మున్సిపాలిటీ. కమిషనర్ అంబటి రమాదేవి.

## రాష్ట్రస్థాయి సీట్లు సాధించిన ఓం ఆదిత్య గాయత్రి విద్యార్థులు..



ఏన్కూరు, జూన్ 28 (ప్రజాపాలన న్యూస్): తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట హైదరాబాద్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20 సీట్లలో 2 సీట్లను ఏన్కూరు మండలంలోని ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. స్కూల్లో చదువుతున్నఉగ్గం అశ్వంత్, వీరోజు దీక్షిత ఈ సీట్లు సాధించారు. ఇరువురు విద్యార్థులు సీట్లు సాధించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి జయరాజు అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు దాసరి రమేష్ మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల విద్య బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం నిర్వాహకులు దాసరి రమేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి 2వ ర్యాంక్ సాధించిన మణిమాల విద్యార్థినికి ప్రజాప్రతినిధుల అభినందనలు...



మల్లాపూర్, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన నూనావత్ మణిమాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకులో నిలవడంతో విద్యార్థినికి, విద్యార్థిని తల్లిదండ్రులు నూనావత్ రాజు హారిక లకు గ్రామ సర్పంచ్ భుక్య గోవింద్ నాయక్, యం.పి.టీ.సి. ఏనుగు రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు శుభాభినందనలు తెలియజేశారు. మణిమాల సిరిపూర్ గ్రామ పేరు ప్రతిష్టలు రాష్ట్ర స్థాయిలో నిలపడం గ్రామానికే గర్వకారణమని, భవిష్యత్తులో మంచి డాక్టర్ పట్టా సాధించి ప్రజలకు వైద్యసేవలందించే స్థాయికి చేరుకుని మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సుశీల విద్యార్థులు ప్రభంజనం



మధిర జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధిరాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్థానిక సుశీల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని సుశీల జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మధిర పట్టణ ఆల్ టైం రికార్డు సృష్టించడం జరిగిందని కళాశాల యాజమాన్యం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఎంపీసీ గ్రూపులో తన్మయ 470 కి 465 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించారు. జి.దివ్య అనూష,464 మార్కులు వి.తనిష్క 463 మార్కులు సాధించారని వారు తెలిపారు.అలాగే బైపీసీ గ్రూపులో 440 కి 435 మార్కులను సహస్ర సాధించగా,431 పార్కులు షేక్ గుల్షన్, వర్షిత సాధించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సర ఎంపీసీ గ్రూప్లో 1000 మార్కులకు 987 మార్కులను ఎం.రిత్విక, కె.సాహితీ సాధించగా,986 మార్కులు ఎస్.శరణ్య,984 మార్కులు ఎం.ప్రణీత సాధించారు బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు 967 మార్కులు వి.నాగజ్యోతి సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ నరసింహారావు, ఏ.ఓ హరినాథ్, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పివికి నివాళులు అర్పిస్తున్న మండల పట్టణ కాంగ్రెస్ నాయకులుపివికి భారతరత్న ఇవ్వాలి



మధిర జూన్28 ప్రజాపాలన ప్రతినిధిఆర్థికఏఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత రత్న ఇవ్వాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ అన్నారు. పీవీ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞశాలి సంస్కరణశీలి పీవీ ముందు చూపుతో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో దేశం ఆర్థికంగా బలోపేతమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధానిగా పీవీ ప్రవేశపెట్టిన సంస్కరణలతో దేశం ఆర్థికంగానే కాకుండా, అణుశక్తి, విదేశాంగ విధానం, అంతర్గత భద్రత వంటి రంగాల్లో గుణాత్మక అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు కౌన్సిలర్లు కోనా ధని కుమార్ మునుగోటి వెంకటేశ్వరావు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్ మాజీ సర్పంచులు కర్నాటి రామారావు బొమ్మ కంటి హరిబాబు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య మైలవరపు చక్రి ఆదిమూలం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎకోసెన్సిటివ్ జోన్ లో ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 28(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో కవ్వాల్ టైగర్ జోన్ కింద నిర్ణయించబడిన గ్రామాలలో మైనింగ్ శాఖతో పాటు ఇతర శాఖలు ఎటువంటి భారీ పరిశ్రమలు స్థాపించడానికి అనుమతి మంజూరు చేయకూడదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అటవీశాఖ అధికారి శాంతారాం, అదనపు కలెక్టర్ రాజేశం, ఎఫ్డిఓ దినేష్ కుమార్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కవ్వాల్ కోర్ ఏరియా ప్రాంతాన్ని మరింతగా విస్తరించడం జరుగుతుందని, దీనిలో భాగంగా సిర్పూర్ (యు) మండలంలోని రాజు గుడా, తుత్తు గుడా, గ్రామాలను ఎకో సెన్సిటివ్ జోన్ గా గుర్తించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులు ఆయా ప్రాంతాలలో ఎలాంటి పరిశ్రమలకు అనుమతించకుండదని, దీని వల్ల పర్యావరణం చెడిపోయే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అటవీ అనుమతులు లేకుండా పూర్తి కాకుండా ఉన్న రోడ్లకు వెంటనే అటవీ అనుమతులు వచ్చేలా చూడాలని సూచించారు. అభివృద్ధి పనులలో ఇలాంటి జాప్యం చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ పెద్దన్న, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



బోనకల్, జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: 2022 మే లో జరిగినటువంటి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు . ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 89 మంది పరీక్షకు హాజరు కాగా 75 మంది ఉత్తీర్ణత సాధించారు. 84.26% రాగ. మొదటి సంవత్సరం విద్యార్థులు 112 మందికి గాను 79 మంది ఉత్తీర్ణత సాధించినారు. 70.5 % నీతి సంవత్సర ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు పి. పూజిత 946 , ఎం. శైలజ 929, బి. సతీష్ 924, మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఎంపీసీ గ్రూప్ నందు జి .నీలిమ 465/470, బి. సుమాంజలి 464/470, ఎం. సాయి సిద్ధార్థ 461/470,460/470, బై పి సి గ్రూప్ నందు ఎస్.కె .షాహీన్ 427/440, పి .హేమలత 416/440, ఎం .మహిత 411/440, హెచ్ఎసి గ్రూపు నందు బి .ఝాన్సీ 420/500, జి. సాయి 412/500. కళాశాలతో మంచి ఫలితాలు సాధించేందుకు గాను విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ , అధ్యాపక అధ్యాపకతల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఎన్.ఎస్.వి జూనియర్ కాలేజ్ బైపిసి మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలోనే మొదటి ర్యాంక్

**అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



జగిత్యాల, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని ఎన్.ఎస్.వి జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎన్. ఎస్.వి జూనియర్ కాలేజ్ బైపిసి మొదటి సంవత్సరంలో రాష్ట్రంలోనే మొదటి ర్యాంక్ మరియు పలు ఉత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ఏరియా ఆసుపత్రిలో దివ్యాంగుల వైద్య పరిక్ష శిబిరాలు



జన్నారం రూరల్, జున్ 28, ప్రజాపాలన: మంచిర్యాల ఏరియా ఆసుపత్రిలో దివ్యాంగుల పరిక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అరుణరాణి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులు ధ్రవీకరణ పత్రమును పొందుటకు మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత తేదీలలో స్థానిక ఏరియా ఆస్పిటల్ లో డాక్టర్ ను సంప్రదించాలన్నారు, మంచిర్యాల ఏరియా ఆసుపత్రిలో జూలై ఐదవ తేది నుంచి సెప్టెంబర్ ఇరువై తొమ్మిది తారీఖు వరకు దివ్యాంగులకు వైద్య పరీక్ష శిబిరాలు నిర్వహించాబడను, గతంలో పొందిన సదరం సర్టిఫికేట్ య్నొక్క పరిమితి కాలము పూర్తి అయిన వారు రేనువాల్ కోరకు నూతనంగా సర్టిఫికేట్ కావలసిన వారు మీ సేవ సెంటర్ లో స్లాట్ బుక్ చేసుకోవడానికి దివ్యాంగులకు అవకాశం సల్పించనైనదని అమె తెలిపారు.

## రాయికల్ ప్రభుత్వ హాస్పిటల్ స్థలంలో ప్రైవేట్ వ్యక్తుల పాగా





రాయికల్, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):రాయికల్ ప్రభుత్వ హాస్పిటల్ కు సంబంధించిన స్థలములో ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించిన వ్యవహారంలో ముగ్గురు అధికారులను సస్పెండ్ చేసి అట్టి భూమిని హాస్పిటల్ చెందినదిగా రెవిన్యూ అధికారులు నిర్ణయించిన ఇప్పట్టి వరకు హాస్పిటల్ కు సంబంధించిన అధికారులు ఆ భూమిని తమ అధీనంలోకి తీసుకోక పోవటాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అలాగే హాస్పిటల్ ను సందర్శించి ప్రజలకు గైనాకలోజిస్ట్ అందుబాటులో ఉండటంలేదని దీనిపై ప్రభుత్వం త్వరగా స్పందించి గైనాకలోజిస్ట్ ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించండలేదని ఎవరు సెలవులోఉంటున్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఆసుపత్రి సిబ్బంది ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బాలలను సంరక్షించడానికి ఆపరేషన్ ముస్కాన్ -08 సిద్ధం

**జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు**




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 28 (ప్రజా పాలన, ప్రతినిధి) : జిల్లా వ్యాప్తంగా బాలల హక్కులకు రక్షణ కల్పించడానికి ఆపరేషన్ ముస్కాన్ -08 బృందాన్ని సిద్ధం చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్ లోని సంబంధిత అధికారులతోప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు అని లో కాదు.. బడిలో ఉండాలని, బాల కార్మిక వ్యవస్థ సంపూర్ణంగా నిర్మూలన కావాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జూలై 01నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా బాలలను గుర్తించి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి, తద్వారా పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. 18 సం లోపు తప్పిపోయిన, కార్మికులుగా పనిచేస్తున్న బాల కార్మికులు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి సంబంధిత అధికారులు వారిని వెట్టిచాకిరీ నుండి విముక్తులను చేయడం జరుగుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలకార్మికులను గుర్తించినవారు డయాల్ -100 లేదా1098 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మహేష్, ఎస్బి సిఐ సుధాకర్, శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



బోనకల్ ,జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు సిఫారసు మేరకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు చొరవతో మంగళవారం రావినూతల గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా అందజేశారు. లబ్ధిదారులు నంచర్ల శోభారాణి 60000 వేల రూపాయలు, వీరపనేని భద్రమ్మ 20000 వేల రూపాయలు, అజ్మీరా చావలి 20000 వేల రూపాయలు, యనమద్ది వెంకాయమ్మ 60000 వేల రూపాయలు వీరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ అదృశ్యం కేసు చేధిస్తాం

## ప్రత్యేక బృందాలతో ముమ్మర విచారణ

## వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

## అజ్ఞాతం వీడిన సత్యమూర్తికి కౌన్సిలింగ్



వికారాబాద్ బ్యూరో జూన్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లాలో సంచలనంగా మారిన తాండూరుకు చెందిన సత్యమూర్తి భార్య అన్నపూర్ణ అదృశ్యం కేసును వదిలిపెట్టేది లేదని, ఖచ్చితంగా ఆమెను కనిపెట్టి తీరుతామని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పేర్కొన్నారు. అన్నపూర్ణ కేసును చేధించాలంటూ పోలీసులకు 48 గంటల గడువు ఇచ్చి పిల్లలతో కలిసి అజ్ఞాతంలోకి వెళ్లిన సత్యమూర్తి, అతని పిల్లలను వారణాసిలో గుర్తించిన విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వికారాబాద్‌కు తీసుకవచ్చిన సత్యమూర్తిని ఎస్పీ కోటిరెడ్డి సమక్షంలో మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ భార్య అదృశ్యం కేసును చేధించలేదనే మనస్థాపంతో సత్యమూర్తి అజ్ఞాతంలోకి వెళ్లారని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో ఈ సంఘటన సంచలనంగా మారడంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సత్యమూర్తిని పట్టుకున్నట్లు వెల్లడించారు. సీసీ పుటేజీల ఆధారంగా పరిగి మీదుగా వెళ్లి శంషాబాద్ ఏయిర్ పోర్టు నుంచి ముంబై, అటునుంచి వారణాసి వెళ్లినట్లు గుర్తించామన్నారు. తిరిగి వచ్చిన సత్యమూర్తికి కౌన్సిలింగ్ ఇచ్చి మనోధైర్యం కల్పించడం జరుగుతుందన్నారు.

**అన్నపూర్ణ కేసులో ముమ్మర విచారణ**

జిల్లాలో గత మూడేళ్లుగా 450 మిస్సింగ్ కేసులు నమోదైతే అందులో 425 కేసులను చేధించడం జరిగిందని ఎస్పీ కోటిరెడ్డి చెప్పుకొచ్చారు. ఇందులో దాదాపు 25 కేసులు మాత్రమే ఎలాంటి అధారాలు లేకపోవడంతో పురోగతిని సాధించలేక పోయామన్నారు. అందులో అన్నపూర్ణ కేసు కూడ ఉందని అన్నారు. అన్నపూర్ణ మిస్సింగ్ కేసులో లీక్రైన్ ఆడియోలో మల్లికార్జున్‌ను సంబాషణతో పాటు సత్యమూర్తి అందించిన ఆధారాలతో అన్నపూర్ణ కేసును చేధిస్తామన్నారు. సత్యమూర్తిని 48 గంటలల్లో గుర్తించిన విధంగానే అన్నపూర్ణ కేసును వదిలిపెట్టుకుంటా ఆమె ఆచూకీని కనిపెట్టి తీరుతామన్నారు. ఈలోగా అన్నపూర్ణ తనంతకు తానుగా తిరిగివస్తే సంతోషమన్నారు. ఇప్పటికే సంచలనంగా మారిన ఈ కేసు కోసం అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో సీసీఎస్, టాస్క్‌ఫోర్స్, ఐటీ బృందాలతో పాటు స్థానిక పోలీసుల బృందాలతో విచారణ ముమ్మరం చేస్తామన్నారు. మరోవైపు కుటుంబాలలో అందరు బందాలకు విలువ ఇవ్వాలని,కుటుంభ సభ్యులను బాధపెట్టే విధంగా ఎవ్వరు చెప్పకుండా అదృశ్యం కావొద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ జీ.శేఖర్ గౌడ్ సిఐలు రాజేందర్ రెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ కార్యాలయ సమీక్షా సమావేశం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వినోద్ కుమార్





రాయికల్, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): పురపాలక సంఘ రాయికల్ కార్యాలయము నందు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థల) వినోద్ కుమార్ రాయికల్ పురపాలక కమీషనర్ తో కలిసి కార్యాలయ సిబ్బంది తో రివ్యూ (సమీక్షా) సమావేశము నిర్వహించినారు. ఈ సమావేశములో పట్టణములో టి.యు. ఎఫ్.ఐ.డి.సి నిధులతో పట్టణ ప్రగతిలో చేపట్టిన పలుఅభివృద్ధి పనులపై సంబంధిత శాఖల ఏ.ఈ.లతో, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఇందులో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాల పనితీరు గురించి,పట్టణ ప్రగతి కార్యక్రమములో చేపట్టిన పనులను గురించిఅధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పట్టణములోని అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి నిలువరించాలని నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం పట్టణపెద్దచెరువుదగ్గర ఏర్పాటుచేస్తున్న మినీ ట్యాంకు బండ్ నిర్మాణ పనులను పరిశీలించినారు. ఈ కార్యక్రమములో జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మునిసిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మున్సిపల్ కమీషనర్ గంగుల సంతోష్ కుమార్, ఏ.ఈలు, జూనియర్ అసిస్టెంట్ కె.గంగనర్సయ్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ఆడాయి రసజ్ఞ



దండేపెల్లి, జూన్28, ప్రజాపాలన ప్రతినిధి: తాజాగా విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో మంచిర్యాల జిల్లా దండేపెల్లి మండలంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల లో చదువుతున్న ఆడాయి రసజ్ఞ ఎంపిసి 967/100 మార్కులు సాదించి తన సత్తా చాటారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ఉపాద్యాయులు రసజ్ఞను అభినందించారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### యుటిఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



బోనకల్, జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధి: పాఠశాల విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ.రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఖాళీలను విద్యా వలంటీర్లతో నైనా భర్తీ చేయాలని, పండిట్ పిఇటి అప్రగేడేషన్ చేయాలని, కేజీబీవీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు వెంటనే పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఇవ్వడంతో పాటు పారిశుద్ధ్య కార్మికు లను తక్షణమే నియమించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు వెంటనే చెల్లించాలని, ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు సీఎంకు లేఖలు రాయడం, మెయిల్స్ పంపడం జరిగిందని అన్నారు. సమస్యలు పరిష్కారం కాక పోతే జులై 1న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించ నున్నట్లు తెలిపారు. అలాగే, 317 జీఓ వల్ల ఏర్ప డిన సమస్యలను పరిష్కరించాలని, 13 జిల్లాల్లో నిలుపుదల చేసిన స్పౌజ్ బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సీఎం హామీ మేరకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అన్నారు. ఉపా ధ్యాయుల సమస్యలు పరిష్కారం కాని పక్షంలో జూలై 7న హైదరాబాద్ లో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం డిప్యూటీ తాసిల్దార్ శ్వేత, ఆర్ ఐ లక్ష్మణ్ కు వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా ఈ ధర్నాకు ప్రతిపక్ష నాయకులు , కార్మిక సంఘాల నాయకులు, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ మండల అధ్యక్షుడు బి. ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల కార్యదర్శులు ఎంసీఆర్ చంద్రప్రసాద్, పీనరసింహారావు, పి గోపాల్ రావు, కే సౌ భాగ్యలక్ష్మి, లెవిన్ ,సద్దాబాబు, జల్లా కోటయ్య , చిన్న రంగారావు, మాధవరావు, టి లక్ష్మి, రాణి , శశి కుమార్ , చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఐ నాయకులు పవన్, అమర్నాథ్, సిఐటియు నాయకులు ఇవి అప్పారావు, అప్పాచారి, కుక్కల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల పంట

### ప్రభుత్వ జూనియర్ కళాశాల - ఇబ్రహీంపట్నం





ఇబ్రహీంపట్నం, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షిక పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను చాటారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన వార్షిక పరీక్షల ఫలితాల్లో అత్యున్నత స్థాయి మార్కులు సాధించి మరోసారి మార్కుల ప్రభంజనం సృష్టించింది. ఎంపీసీ సెకండ్ ఇయర్ లో తెడ్డు శృతి 1000 కి 986 బీపీసీ సెకండియర్లో యం.శ్రీ హర్షిని1000కి982, సిఈసి సెకండ్ ఇయర్ లో ఏ.మంగ 1000కి909, హెచ్.సి సెకండ్ ఇయర్ లో బి.శ్రీనివాస్ 1000కి795, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో ప్రీతి 470కి458, బీపీసీ ఫస్ట్ ఇయర్ లో జ్యోతిర్మయి 440కి423, సిఈసి ఫస్ట్ ఇయర్ లో బి.రమ్య 500కి464,హెచ్.ఈ.సి ఫస్ట్ ఇయర్ లో వర్ష 500కి389 ఇంత మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అసం సంజీవ్, మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. తల్లిదండ్రుల, గురువుల పేరు నిలబెట్టి గొప్ప స్థాయికి వెళ్లాలని ఆశీర్వదించారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న దళితబంధు మంచిదే కానీ సబ్సిడీ రుణాల మాటేమిటి

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపణ



కోరుట్ల, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రంగాల్లో అర్హులైన దళితులకు ప్రతిఏటా ఇచ్చే స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలను ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న అందించకపోవడం చోచనీయమని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు. మంగళవారం కోరుట్ల లోని తన కార్యాలయంలో పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి దళితబంధు పెరిట రాష్ట్ర ప్రభుత్వం కొంత మంది దళితులకు అందిస్తున్న సదుపాయాలను స్వాగతిస్తున్నమని అదే సందర్భంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాల మాటేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని దళిత యువత గ్రహిస్తున్నారని ఇలానే కొనసాగితే భవిష్యత్తులో తిరుగుబాటు తప్పదన్నారు.ఎస్సీ కార్పొరేషన్ అధికారులు జరిపిన ఇంటర్వ్యూలో అర్హత పొందిన దళిత యువకులకు బ్యాంకుల నుండి ఇచ్చే రుణాలకు డిపాజిట్ చేస్తేనే పైల్ పైనల్ అవుతుందని బ్యాంకు అధికారులు తిరకాసు పెట్టడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసిమరి డిపాజిట్లు చేశారని, సంవత్సరం గడుస్తున్న సబ్సిడీ రుణాలు అందకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నయని వాటిని కట్టలేని స్థితిలో వున్న దళిత యువత కు ఇకనైనా రుణాలు మంజూరు చేసి వారిని అదుకోవాలని పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పీవీ నర్సింహారావుకు నివాళులర్పించిన మంత్రి మల్లారెడ్డి డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్



మేడిపల్లి, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 101వ జయంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్లోని పీవీ ఘాట్ లో కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగుల సుదర్శన్ రెడ్డి, కార్పొరేటర్ కోల్తూరి మహేష్ పీవీ నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా శ్రీ మహామాయి దేవి ఆరాధన ఉత్సవం



మేడిపల్లి, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : శ్రీ మహామాయి దేవి ఆరాధన జేష్ఠ అమావాస్య సందర్భంగా ఉప్పల్లోని శ్రీ శివశంకర మాహామాయి దేవాలయంలో మహామాయి దేవి ఆరాధన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంతా చారి,బిక్షపతి,రాజగోపాలాచారి,రాజమల్లేష్ చారి,చొల్లేటి బ్రహ్మ చారి, శ్రీనివాస్,శ్రీధర్,పల్లెర్ల గోపి,శమిర్ పేట ధర్మ రెడ్డి,హనుమంతు రెడ్డి,శ్రీనివాస్ శర్మ,మంకాలి లక్ష్మణ్,మందుముల అంజిరెడ్డి,ఈగలక్ష్మినారాయణ,శ్రీధర్,బజార్ జాగనాథ్ గౌడ్,మినంపల్లి మురళి,బాలక్రిష్ణ గౌడ్,పుడుర్ క్రిష్ణా రెడ్డి,బుర్ర శేఖర్ గౌడ్,ఎలగొని ప్రకాష్ గౌడ్,బాల్ రాజు,తీగ విఠల్ రావు,దువా రమేష్,తురాయి మహేందర్,రంగా సతీష్,అనంత చారి, వేంకటేశ్,రాజు,పపాయ్య,క్రిష్ణా రెడ్డి, మల్లేష్,రాం ప్రకాష్,భావని శంకర్, సంతోష్,మరియు అనేక మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.


## ఫొటోగ్రఫీ మండల అధ్యక్షుడిగా పరమేష్



ఏన్కూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఏన్కూరు మండల ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడి ఎన్నిక మంగళవారం జరిగింది. మండల అధ్యక్షుడు కొవ్వూరి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫోటోగ్రఫీ నూతన మండల అధ్యక్షుడిగా టి ఎల్ పేట గ్రామానికి చెందిన బీరెల్లి పరమేశ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా సింగం నేటి నరేష్, ట్రెజరర్ గా భూక్య జగన్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారావు, కిషోర్, సైదా,సురేష్, వెంకీ,నవీన్ చారి, అఖిల్, అనిల్, అశోక్, హరీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## శ్యామలతో పెళ్లి



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

"అన్నా వేరుపడ్డం కదా! నా ఫ్రెండ్స్ ఫంక్షన్స్‌కు నేనే పోవాలి. నేనే కానుకలు ఇవ్వాలి కదా!. అందుకని వాళ్ళు ఇచ్చిన కానుకలు నేనే తీసుకోవాలి అన్నాడు. ఈ తర్కానికి నా బుర్ర తిరిగిపోయింది. ఎంత ముందు చూపో తమ్మునికి అని ఆశ్చర్యమేసింది. ఆలోచిస్తే అతని ఆలోచన సమంజసమే అనిపించింది. ఇప్పుడు కట్న కానుకలు సంస్కృతి బాగా తగ్గిపోయింది. పెళ్ళి ఖర్చుల్లో ఆసరాగా ఉంటుందని పూర్వం ఇలా కట్నకానుకలు చదివించేవారు.

ఓసారి మా చుట్టాల ఇండ్లల్లో ఒక పంచాయితీ జరిగింది. ఒకాయన రెండు రూపాయలు కట్నం చదివిస్తే, తనకు రూపాయే కట్నం చదివించాడని ఆ పంచాయితీ. ఇలా ఎంత కట్నం చదివిస్తే, అంతకు తక్కువ కాకుండా తిరిగి వారికి చదివించాల్సి ఉంటుందనేది సంప్రదాయం. కాలక్రమంలో ఐదు రూపాయలు, పది రూపాయలు, యాభై రూపాయలు నుండి వంద రూపాయలకు చదివింపులు పెరిగాయి. మేనమామలు, మేనత్తలు, సడ్డకుడులు, ఆడబిడ్డలు, చదివించే కట్నాలు ఇప్పుడు వేలల్లో ఉంటాయి. ఫ్రిజ్, మంచం, పరుపు బట్టలు, బీరువా, బైక్, కారు, గోల్డ్ చైన్, బంగారు ఉంగరం, కొత్త సంసారానికి పెండ్లిలో ఇచ్చే వంట గిన్నెలు, వంట పాత్రలు, రిసెప్షన్ ఖర్చులలో సౌజన్యం, వరకట్నంలో కొంత భాగం వంటివి ముందు అనుకొని, పెట్టుపోతల్లో సహకరిస్తుంటారు. పేదలు ఇండ్లల్లోనూ, ధనికుల ఇండ్లలోనూ స్థోమతను బట్టి ఇప్పటికీ ఈ సంప్రదాయం కొనసాగుతున్నది. అలా ఆ కాలంలో బంధువులు నగదు రాయిస్తే, స్నేహితులు వస్తువు రూపంలో కానుకలు ఇచ్చేవారు.

పెళ్లి తంతులన్నీ ముగిసి కొందరు నిద్రలోకి జారుకున్నారు. తెల్లవారక ముందే అలుకుపోత కార్యక్రమాలు, వంట ఏర్పాట్ల కార్యక్రమాలు మొదలయ్యాయి. ఒకవైపు పొయ్యిల రగిలిస్తున్నారు. మరోవైపు కూరగాయలు కోస్తున్నారు. ఇంకోవైపు మేకలను కోస్తున్నారు. అందరూ హడావుడిగా వాగుకు కాలకృత్యాలకు వెళ్లి వచ్చి మొఖం, స్నానాదికాలు గబగబా కానిస్తున్నారు. అంతా పెళ్లి హడావుడి. కొందరు ఇంకా నిద్రలేవలేదు.

ఉదయం ధర్మపురి బ్రాహ్మణ మిత్రులు వారికిచ్చిన వసతి నుంచి పెళ్ళి ఇంటికి వచ్చేసరికి మేకలు కోస్తున్న దృశ్యం కళ్ళ బడింది. ఆ రక్తం, మాంసం, ముక్కలు, మేక తోళ్ళు, కడిగిన నీళ్ళు, ఆ ప్రదేశమంతా రక్త బీభత్సంగా కనపడింది. వారు తమ జీవితంలో ఇలాంటి దృశ్యం ఎన్నడూ చూసి ఉండరు. వారి ప్రాణాలు పైపైనే పోయినట్టనిపించింది అన్నారు. ఇక ఇక్కడ ఉండకూడదని పైడిమడుగునుండి స్నానాల కార్యక్రమం ముగించుకుని వెంటనే కోరుట్లకు బయలుదేరి జగిత్యాల మీదుగా ధర్మపురి చేరుకున్నారు. వారు ఆ పెళ్ళి నాటి దృశ్యాలను మరిచిపోకుండా ఇప్పటికీ గుర్తు చేస్తూనే ఉంటారు. ధర్మపురి పెళ్ళిళ్ళలో బ్రాహ్మణులకు తినేయన్ని లడ్డూలు పెడతారు. మా పెళ్ళిలో తలా రెండు చొప్పున లెక్కపెట్టి ఇచ్చారట. ఇదేం పద్దతి అని ఆశ్చర్యపోయారట.

ఉదయం 11 గంటలకు చక్కని భోజనాలు ఏర్పాటు చేశారు. ఆ కాలంలో వందలాదిమంది పెళ్ళికి రావడం, భోజనాలు పెట్టడం గొప్ప విషయమే. పైడిమడుగులో వాగు ఒడ్డున ఎకరాలకొద్దీ పరచుకుని పెద్ద మట్టి ఉంటుంది. అక్కడ దేవతలకు పూజలు చేస్తారు. కొత్త పెళ్లి జంటను అక్కడికి తీసుకువెళ్లి పూజలు జరిపిస్తారు. అన్నిట్లో అమ్మ వెంటే ఉంటుంది. కానీ, ముత్తైదువు కాదని పక్కన ఉంచేవారు. ముత్తైదువులే అన్ని కార్యక్రమాలను ముందుండి జరిపిస్తారు. పెళ్లికి మాతోపాటు ఇంటి చాకలివారు వెంటవచ్చి అన్ని కార్యక్రమాలు చూసుకున్నారు. చాకలి మహిళలను మేము ఇంటి ఆడపడుచుగా గౌరవించడం మా సంప్రదాయం. చాలా కులాల్లో చాకలివారిని ఇంటి ఆడపడుచుగా పండుగ పబ్బాల్లో గౌరవిస్తుంటారు. పిండివంటలు, వగైరా సమర్పించుకుంటారు.

సాయంత్రం అప్పగింతలు. వాతావరణమంతా ఒక్కసారిగా విషాదంగా మారిపోయింది. అందరూ ఏడుస్తుంటే శ్యామలతోపాటు నాకు కూడా ఏడుపు వచ్చింది. వాళ్ళ తరఫు బంధువులు, నా తరఫు బంధువుల చేతుల్లో పెట్టి దండం పెట్టి మంచిగ చూసుకోండి అని అంటూ కన్నీరు పెట్టారు. గంటకు పైగా అప్పగింతల కార్యక్రమం సాగింది. ఆ తర్వాత కన్నీళ్ళు తుడుచుకున్నారు. భాజాభజంత్రీలు మొదలయ్యాయి. బావమరుదులు పెండ్లి పిల్లవాడిని కొద్దిదూరం ఎత్తుకొని ముందుకు సాగారు. పరుపు, బట్టలు, నవారు మంచంతో సహా ఊరేగింపు తీసి మమ్మల్ని బస్సు ఎక్కించారు. రాత్రికి జగిత్యాల చేరుకున్నాము. జగిత్యాలలో అంగడి బజారు నుండి ఇంటికి సన్నాయి తమ్మల్లవారి బాజాల చప్పుడుతో ఇంటికి చేరుకున్నాము.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# చర్చ్ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

**బిజెపి యువనేత బిపి నాయక్ కు సంఘం వారు అభినందనలు**



బోనకల్, జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామ చర్చ్ ఆలయ నిర్మాణానికి బీజేపీ యువనేత బిపి నాయక్ అండగా నిలిచి ఆర్థిక సాయాన్ని అందించారు. సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన వివిధ సంఘాల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలోని అత్యద్భుత చర్చ్ ఆలయాన్ని నిర్మిస్తున్నందుకు కమిటీ వారికి గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని యజ్ఞంగా తీసుకున్న గ్రామస్తుల,మహిళల సంకల్పశక్తిని కొనియాడారు. ఈ స్థలం నుండి సమాజానికి మంచిని, సత్ప్రవర్తనను నేర్పాలని సూచించారు. అనంతరం ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ్ లు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి నిధులు సరిపోక ఆపదలో ఉన్న సంఘం వారు తమని సంప్రదించగా యువనేత బీపీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లామని, యువనేత హామీ ఇచ్చిన అతికొద్ది రోజుల్లోనే ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆళ్ళపాడు గ్రామస్తులు సంఘం వారు ఎంతో రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరీదు పరశురాముడు,మంద రాజ్యం, వెంకట్రావ్, సురేష్, లక్ష్మయ్య, మొండితోక ఆదాం, సైదులు, పెద్ద కిట్టయ్య, ఆదామ్ వేల్పుల, గద్దల బూసి, జీవరత్నం, లక్ష్మణ్, రమేష్ వేల్పుల, దేవమణి సాంబ గ్రామస్తులు, ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో సిసిఆర్ సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ

**సి సి అర్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఐలవేని నర్సయ్య**



జన్నారం రూరల్, జున్ 28, ప్రజాపాలన: కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ మంచిర్యాల విభాగం ఆధ్వర్యంలో ఆర్టీఐ పై అవగాహన నూతన సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ కార్యక్రమం మంచిర్యాల సిపిఐ కార్యాలయం లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఐలవేణి నర్సయ్య హాజరై నూతన సభ్యులకు ముఖ్య సలహాలు సూచనలు చేశారు. నూతన సభ్యుల దగ్గర అఫిడవిట్ అందుకొని గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం అయన సి సి ఆర్ రాగుల రవి నూతన సభ్యులతో మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం 2005 లో వచ్చినప్పటికీ ఇప్పటికీ గ్రామస్థాయిలో చాలామందికి కనీసం దరఖాస్తు చేయడం కూడా అవగాహన లేకుండా ఉందని అన్నారు. ఆర్.టి.ఐ చట్టం పై ప్రజల్లో అవగాహన కొరకు అక్రమాలు, అలసత్వం, అన్యాయం, అవినీతి, అశ్రద్ధ రూపుమాపడం కోసం సిసిఆర్ కృషి చేస్తుందని తెలిపారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అని గ్రామ స్థాయి నుండి సిసిఆర్ కార్యక్రమంలో విస్తృతం చేయాలని తద్వారా మెరుగైన ప్రజా ప్రయోజనం కలుగుతోందని సిసిఆర్ సభ్యులు తెలిపారు. కేంద్ర కమిటీ సూచనలతో కార్యక్రమం చేసే ఈ విషయంలో సంస్థకు అధికారులపై తమకు ఎలాంటి విభేదాలు లేవని కేవలం ప్రజా సంక్షేమం కోరకే సంస్థ పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కన్వీనర్ సిసిఅర్ ఐడి గుర్తింపు పంపిణీ సిసిఆర్ ప్రతినిధి రాగుల రవి, మందమర్రి ఇంచార్జ్ వేల్పుల కిరణ్ కుమార్, మంచిర్యాల ఇంచార్జ్ మిట్టపల్లి సంతోష్ కుమార్, నస్పూర్ కాలనీ ఇంచార్జ్ హరి రామకృష్ణ, జైపూర్ ఇంచార్జ్ జి రవి తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిదిగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కందిడి శ్రీరామ్



ఇబ్రహీంపట్నం జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో నగర కేంద్రంలో జిల్లా విబాగ్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ పాల్గొని మాట్లాడుతూ... ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ యొక్క రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా పాఠ్యపుస్తకాలు దుస్తువులు విద్యార్థులకు అందకపోవడం విడ్డూరమైన పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ఏ ఒక్క పాఠశాలలో కూడా మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేటు విద్యా సంస్థల పేరుతో విద్యను వ్యాపారం గా మలుచుకుని సామాన్యమైనటువంటి తల్లిదండ్రులను మోసం చేస్తూ విచ్చలవిడిగా చెలరేగి పోతున్నాయి. తక్షణమే ఈ యొక్క ప్రైవేటు పాఠశాలల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలను,బట్టలను తక్షణమే ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణను ప్రకటించడం జరిగింది లిఈ నెల 30న డీఈవో జూలై 1 ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు ధర్నా. జూలై 4న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు,పాఠశాల యాజమాన్యాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైద్రాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ వంగ.సంజీవ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు %ఖ%.శశిధర్ రెడ్డి,విభగ్ %ాఖీణ% కన్వీనర్ %ణ% సందీప్,నగర సంయుక్త కార్యదర్శి సంతోష్,ఢిల్లీ అనిల్.తదితరులు పాల్గన్నారు.

# పట్లూరులో తెలంగాణ క్రీడా ప్రాంగణానికి భూమి పూజ: డిఆర్డిఏ కృష్ణన్



వికారాబాద్ బ్యూరో జూన్ 28 ప్రజా పాలన : గ్రామీణ యువతను శారీరకంగా మానసికంగా దూరంగా చేయడమే లక్ష్యంగా తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నామని డి ఆర్ డి ఎ కృష్ణన్ అన్నారు. మంగళవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని తయారుచేయడానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటలపాటిల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. నేటి యువత పుస్తకాల పురుగుల్లా తయారవుతున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. యువత శారీరకంగా దృఢంగా ఉండాలి అంటే తనకు నచ్చిన ఏదో ఒక ఆటను ఆడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ యువతకు క్రీడల్లో ప్రోత్సహించేందుకు తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సెల్ఫోన్లు టీవీలకు నేటి యువత ఆకర్షించినంతా ఆటలకు కేటాయించడం లేదని విచారం వ్యక్తం చేశారు. క్రీడల్లో పాల్గొన్న యువతకు చతురత ఐకమత్యం సమయస్ఫూర్తి క్రమశిక్షణ వంటి లక్షణాలు అలవడుతాయని చెప్పారు. క్రీడల్లో రాణించిన యువతకు ప్రభుత్వ ఉద్యోగాలలో తగిన రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్నాథం ఏపీవో అంజిరెడ్డి ఇన్చార్జి ఎంపీవో లక్ష్మీకాంత్ విట్టల్ పంచాయతీ కార్యదర్శి సంతోష ఉప సర్పంచ్ మోయిజ్ రైతుబంధు అధ్యక్షుడు శేఖర్ స్వామి పార్టీ అధ్యక్షుడు గొల్ల ముసలి అశోక్ డీలర్ మోహన్ శ్రీశైలం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్



జగిత్యాల, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల అర్బన్ మండల తిప్పన్న పెట్, మోతే గ్రామాల్లో పల్లే ప్రకృతి వనం, వైకుంఠ ధామం, కంపోస్ట్ షెడ్డు లను ప్రారంభించి, కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసి, రూరల్ మండల వెల్దుర్తి గ్రామంలో వైకుంఠ ధామం, క్రీడా ప్రాంగణం ప్రారంభించి, వానాకాలం పంట పెట్టుబడి రైతు బంధు విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకంచేసి, వెల్దుర్తి, గొల్లపల్లే లో సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు ములాసపు లక్ష్మి, పాలేపు రాజేంద్ర ప్రసాద్, జెడ్పీటీసీ మహేష్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచులు జయ రాజలింగం, స్వప్న రాజేశ్వర్ రెడ్డి, బుర్ర ప్రవీణ్, ప్రకాష్, చెరుకు జాన్, ఎంపిటిసి లు రాజశేఖర్ రెడ్డి, అర్బన్ మండల రైతు బంధు కన్వీనర్ జుంబర్ట్ శంకర్, ఉప సర్పంచి లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మండల అధ్యక్షులుగా తుపాకుల చార్వాకుడు..



తల్లాడ, జూన్ 28 (ప్రజాపాలన న్యూస్) : జనసేన తల్లాడ మండలపార్టీ అధ్యక్షులుగా మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన తుపాకుల చార్వాకుడు నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నియమించిన నియామకపు ఉత్తర్వులు ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా చార్వాకుడు మాట్లాడుతూ మండలంలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. అదేవిధంగా మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తనకు ఈ పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, జిల్లా అధ్యక్షులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం పై యుద్ధానికి సిద్ధం కారుమంచి యాకోబు



వైరా, ప్రజాపాలన ప్రతినిధి: సడక్ బంద్ ను విజయవంతం చేయాలని మాదిగల మహా గర్జన విజయవంతం చేయాలని వైరా మండల కేంద్రంలో గల గన్నవరం గ్రామంలో సడక్ బంద్ చలో హైదరాబాద్ విజయవంతానికి కరపత్ర ఆవిష్కరణ ఎం ఎస్ పి మండల కన్వీనర్ కారుమంచి యాకోబు మాదిగ గారు మాట్లాడుతూ ఒక్క రూపాయి కూడా ఖర్చు లేని వర్గీకరణకు బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి 8 సంవత్సరాలు దాటిన పార్లమెంట్లోని ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టకుండా జాప్యం చేస్తున్నారని అందువలన మాదిగలకు మాదిగ ఉప కులాలకు తీరని నష్టం జరుగుచున్నదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం స్పందించి వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్చార్జి మాగంటి బాబురావు మాదిగ మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణకు ఎన్ డి ఏ మిత్రబక్షమైన ఇతర వామపక్షాలు అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణ సమర్థించాయి కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలో పూర్తి మెజార్టీతో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇంతవరకు పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టక పోవడం దురదృష్టకరం అని వాపోయారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కారుమంచి వెంకయ్య గారు మాదిగ మరియు కారుమంచి రవి మాదిగ కారుమంచి జీవరత్నం కిన్నెర రమేష్ లతా భవాని పొన్నమ్మ సునీత ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెల పోరాటానికి మద్దతు పలికిన ఐద్వా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి రత్నమాల




ఇబ్రహీంపట్నం జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధి :వరంగల్ జిల్లా జక్కలోది గ్రామంలో గత 50 రోజులుగా పేద ప్రజలు అందరూ గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే పోలీసులు తీసివేసి పేద ప్రజల పైన లాఠీఛార్జి చేసి కేసులు పెట్టిన దానికి నిరసనగా ఈ రోజు రాస్తారోకో చేస్తుంటే, ఐద్వా రాష్ట్ర కోశాధికారి రత్నమాల ను అనేక మంది మహిళలపై లాఠీఛార్జి చేసి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టి అన్నారం గ్రామంలో ఐద్వా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర రాస్తారోకో చేసి నిరసన తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో నిరుపేదలు, గుడిసెలు వేసుకుంటే లాఠీఛార్జ్ చేసి అరెస్టు చేయడం అనేది తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లో రంగారెడ్డి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ , వృత్తి సంఘాల నాయకులు, పగడాల యాదయ్య , సిఐటియు జిల్లా నాయకులు తీర్పు నరసింహ మునిందర్ రెడ్డి సర్వయ్య, సౌజన్య, బహుజన సమాజ్వాది పార్టీ నల్ల ప్రభాకర్ , వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.



# ఇట్లు మారేడుమిల్లి.. టీమ్ ఇంత శ్రమించారా?


గత ఇరవైఏళ్ల సినీ ప్రయాణంలో హీరో అల్లరి నరేష్ తనదైన మార్కు కామెడీ ఎంటర్ టైనర్ లకే ప్రధాన్యం ఇన్తూ వచ్చారు. ఆయనతో అత్యధిక శాతం అంటే నూటికి 99 శాతం దర్శకులు నిర్మాతలు కామెడీ ఎంటర్ టైనర్స్ చేయడానికే ఇష్టపడ్డారు. కానీ ఒక్కరిద్దరు దర్శకులు మాత్రమే నరేష్ లోని కొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. అలా కొత్త పంథాలో నరేష్ ని ఆవిష్కిస్తూ 'నేను' ప్రాణం వంటి సినిమాలు రూపొందారు. ఇవి నరేష్ లోని కొత్త కోణాన్ని ఆవిష్కరించాయి. అయితే ఆ తరువాత నరేష్ తో ఈ తరహా చిత్రాలు చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. కామెడీ చిత్రాల్లో నటించడం మొనాటనీగా ఫీలవుతున్న తరుణంలో అల్లరి నరేష్ ని కొత్తగా ఆవిష్కరించిన మూవీ 'నాంది'. నరేష్ ని సీరియస్ పాత్రలో చూపించి సరికొత్త ఇమేజ్ ని అందించింది. కామెడీ సినిమాలే కాదు.. కొత్త తరహా సినిమాలు కూడా నరేష్ చేయగలడని నిరూపించింది. ఈ మూవీ అందించిన ఉత్సాహంతో ఇప్పుడు అల్లరి నరేష్ ఇదే పంథాని అనుసరిస్తూ కొత్త తరహా సినిమాలు చేస్తున్నారు. అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. రాజ్ మోహన్ ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది. హాస్య మూవీస్ బ్యానర్ పై జీ స్టూడియోస్ సమర్పణలో రాజేష్ దండ ఏఆర్ మోహన్ నిర్మిస్తున్నారు. మారేడు మిల్లి అడవుల్లో టీమ్ షూటింగ్ చేస్తోంది. 55 రోజుల పాటు ఈ మూవీ కోసం టీమ్ యుద్ధం చేసిందని చెప్పొచ్చు.




కెమెరామెన్ డైరెక్టర్ ఈ మూవీ షూటింగ్ కోసం రిస్క్ లు చేస్తూ షూట్ చేసిన తీరు ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా మంగళవారం ఈ మూవీ ప్రీ టీజర్ ని చిత్ర బృందం విడుదల చేసింది. ఆనంది హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ప్రీ టీజర్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. రోప్ ల సహాయంతో కెమెరామెన్ ని ఓ హీమ్యాన్ స్పైడర్ మ్యాన్ చెట్ల మధ్య వేలాడదీసి షూట్ చేసిన విజువల్స్ చాలా హైలైట్ గా నిలవనున్నట్టుగా తెలుస్తోంది. ఇక ఒక్కో లొకేషన్ కు చేరుకోవడానికి టీమ్ కు కాలినడకన నాలుగు గంటలు పట్టేదట. కొండలు గుట్టు.. వాగులు వంకలు చెట్లు.. తుప్పల్లో నడుస్తూ టీమ్ తో పాటు హీరో హీరోయిన్ కాలినడకన లొకేషన్ కు చేరుకున్నారట.

250 మంది టీమ్ సైనికుల్లా ఈ మూవీ షూటింగ్ కోసం శ్రమించారని తెలుస్తోంది. 22 అత్యంత ప్రమాదకరమైన లొకేషన్ లలో షూట్ చేశారట. అంతే కాకుండా మారేడు మిల్లి అడవుల్లో వున్న వంజాంగి కి ఉదయం 3 గంటలకే వెళ్లేవారట. ఇందు కోసం టీమ్ 6 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయడం విశేషం. ప్రమాదమని తెలిసినా సినిమా ఔట్ పుట్ కోసం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' టీమ్ రిస్క్ చేయడం విశేషంగా చెబుతున్నారు. ఈ మూవీ టీజర్ ని జూన్ 30న విడుదల చేయబోతున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ మూవీకి రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ ని అందిస్తున్నారు.

# మొహెంజొదారో చేదు జ్ఞాపకాల్ని మర్చిపోలేదింకా!



బుట్ట బొమ్మగా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే తన కెరీర్ లో ఉత్థాన పతనాల గురించి తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది. కెరీర్ లో మొత్తం ఆరు వరుస అత్యుత్తమ విజయాలను అందుకున్నానని తెలిపిన పూజా హృతిక్ తో తన బాలీవుడ్ డెబ్యూ సినిమా మొహంజోదారో జ్ఞాపకాలను కూడా పంచుకుంది. ఈ సినిమా తన కెరీర్ లో చెత్త అని ప్రస్థావించింది. మొహంజోదారో ని లీస్ట్ మూవీగా అభివర్ణించింది. హృతిక్ రోషన్ తో కలిసి చేసిన ఈ సినిమా తన కెరీర్ లో అత్యల్ప స్థానంలో ఉందని .. ఆ మూవీ వల్ల తనకు ఆ ఏడాది అవకాశాలు ఏవీ రాలేదని కూడా వెల్లడించింది. పూజా హెగ్డే చివరికి తెలుగులో తనను ఆదుకున్న సినిమా ఎలా వచ్చిందో కూడా వెల్లడించింది. ఆరంభ చిత్రం (ముకుంద)లో అవకాశం కమర్షియల్ గా క్లిక్ అయ్యిందని అప్పటి నుండి ఇది తనకు అద్భుతమైన రైడ్ గా మారిందని వెల్లడించింది. ప్రముఖ మ్యాగజైన్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పూజా ఈ సంగతులన్నీ వెల్లడించింది. ప్రతి చిత్రం దేనికదే ప్రత్యేకం.. దానికంటూ ఒక స్వీయ విధిరాత ఉంటుందని తాను భావిస్తానని పూజా తెలిపింది. అయితే ఒక చిత్రం బాగా ఆడినా ఆడకపోయినా కానీ భవిష్యత్తులో తాను మాత్రం ప్రభావితం కాకూడదనే ఉద్దేశ్యంతో తాను బాక్సాఫీస్ ఫలితానికి ఏ విధంగానూ అటాచ్ చేసుకోనని తెలిపింది. జయాపజయాలను ఖాతరు చేయనని కూడా అంది. తన కెరీర్ లో ఇప్పటివరకు బెస్ట్ మూవీస్ గురించి లీస్ట్ మూవీ గురించి పాయింట్లను వివరిస్తూ వరుసగా ఆరు హిట్ చిత్రాలను కలిగి ఉండడం బెస్ట్ అని తెలిపింది. ఇది అద్భుతమైన అనుభూతి అని తెలిపింది. అయితే కెరీర్ ప్రారంభంలోనే తన లీస్ట్ పాయింట్ గురించి ప్రస్థావిస్తూ 'మొహంజోదారో' పేరును తెలిపింది. హిందీ డెబ్యూ 'మొహంజోదారో' ఫ్లాపయ్యాక ఆ ఏడాది అంతా తనకు పని లేదని కూడా తెలిపింది. పూజా హెగ్డే తన కెరీర్ లో టర్నింగ్ పాయింట్ గురించి చెబుతూ.. తాను చేయాలనుకున్న సినిమాలు తనవైపు వచ్చినా కానీ దురదృష్టవశాత్తు అవి బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కాలేదని తెలిపింది. చివరికి కమర్షియల్ గా క్లిక్ అయిన పెద్ద మూవీ ఒకటి ఉందని తెలిపింది. అది బహుశా జూనియర్ ఎన్టీఆర్ తో అరవింద సమేత వీర రాఘవ చిత్రం గురించి ప్రస్తావించిందని భావించాలి. అప్పటి నుండి పూజా తనకు అద్భుతమైన రైడ్ సాధ్యమైందని తెలిపింది. తాను ఇంకా చాలా దూరం వెళ్ళాలి అని అంది. ఎన్నో రకాల సినిమాలు చేయాలని తహతహలాడుతున్నానని.. చాలా మంది తన ఫేవరెట్ దర్శకులతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని తెలిపింది.

## రామ్ పోతినేని "విజిల్" సాంగ్ కి అదిరిపోయే రెస్పాన్స్!

రామ్ పోతినేని హీరోగా, డైరెక్టర్ లింగుస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్ టైనర్ ది వారియర్. ఈ చిత్రం లో రామ్ ఒక పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో నటిస్తున్నారు. రామ్ సరసన హీరోయిన్ గా కృతి శెట్టి నటిస్తుంది. సిల్వర్ స్క్రీన్ పతాకం పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సెన్సేషన్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. అయితే ఈ చిత్రం నుండి విడుదల అయిన మరో మాస్ సాంగ్ విజిల్ కి సూపర్ మాస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ పాటకు తెలుగు మరియు తమిళ భాషల్లో కలిపి 12 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం విశేషం. సోషల్ మీడియాలో ది వారియర్ చిత్రం సాంగ్స్ ఓ రేంజ్ లో క్రేజ్ ను సొంతం చేసుకున్నాయి. ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తున్న ఈ చిత్రం ను జూలై 14, 2022 న ప్రపంచ వ్యాప్తంగా భారీగా థియేటర్ల లో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.

# నేను డైరెక్టర్ ని కాదు కేవలం మీడియేటర్ ని


తనదైన మార్కు కుటుంబ భావోద్వేగాల్ని జోడించి కమర్షియల్ ఎంటర్ టైనర్ లని అందిస్తూ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుంటారు దర్శకుడు మారుతి. ప్రస్తుతం ఆయన తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ పక్కా కమర్షయల్. గోపీచంద్ హీరోగా నటించారు. రాశిఖన్నా హీరోయిన్. గీతా ఆర్ట్స్ 2 యువీ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించిన కమర్షియల్ ఎంటర్ టైనర్ ఇది. జూలై 1న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా దర్శకుడు మారుతి ప్రమోషన్స్ తో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకుడు మారుతి ప్రభాస్ చిరంజీవిలతో చేయబోయే ప్రాజెక్ట్ లపై పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. వారిని తన సినిమాల్లో ఎలా చూపించబోతున్నాడో వివరించాడు. ఫ్యాన్స్ దృష్టి కోణం నుంచి హీరోలని వాళ్లు ఏ విధంగా చూడాలనుకుంటున్నారో తెలుసుకుని అదే పంథాలో వారిని ఆవిష్కరిస్తుంటానని చెప్పుకొచ్చారు. చిరంజీవి అయినా ప్రభాస్ అయినా ఆడియన్స్ కోరుకున్న పంథాలోనే వారిని ఆవిష్కరించాలనుకుంటానని తెలిపారు. అంతే కాకుండా ప్రేక్షకులు ఎలా హీరోలని చూడాలని ముచ్చటపడుతున్నారో.. ఎలాంటి పాత్రల్లో చూపిస్తే వారికి నచ్చుతుందో ... ఆ విషయాల్ని హీరోలకు స్పష్టంగా వివరిస్తాను. వారి ఫీలింగ్స్ కి దగ్గరగా హీరోల పాత్రలు వుండేలా తీర్చిదిద్దుతుంటాను. ఈ విషయంలో నేను డైరెక్టర్ గా కాకుండా హీరోలకు ప్రేక్షకులకు మధ్య వుండే మీడియేటర్ లా వ్యవహరిస్తానన్నారు. ఇదే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవితో పాటు ప్రభాస్ తోనూ తాను సినిమాలు చేయబోతున్నానని క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు చిత్రాలకు సంబంధించిన పూర్తి వివరాల్ని పక్కా కమర్షయిల్ రిలీజ్ అయిన మూడు వారాల తరువాత



వెల్లడిస్తానని స్పష్టం చేశారు. ఇక ప్రభాస్ తో చేయబోతున్న సినిమా విషయంలో ఎలాంటి ప్రయోగాలు చేయడం లేదని ప్రభాస్ మార్కు యాక్షన్ అంశాలకు తన మార్కు కామెడీ అంశాలని జోడించి చేయబోతున్నాడట మారుతి. దిలా వుంటే ఇండస్ట్రీ వర్గాలు మాత్రం ఈ దర్శకుడి క్రేజీ ప్రాజెక్ట్ లని చూసి అదృష్టం అంటే ఇలానే వుంటుందేమో! అని కామెంట్ లు చేస్తున్నారట. ఒకే సారి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో డీవీవీ దానయ్య సినిమా.. అలాగే ఎదురుచూడని మెగాస్టార్ చిరంజీవి నుంచి ఆఫర్ రావడం.. దాన్ని ఉవీ క్రియేషన్స్ వారు నిర్మిస్తామని చెప్పడంతో అద్‌ఋష్టం అంటే మారుతిదే అంటూ ఇండస్ట్రీ వర్గాలు కామెంట్ లు చేస్తున్నారట.

# గర్భంతో అలియాభాట్ హాలీవుడ్ సాహసం?


బాలీవుడ్ నటి అలియాభట్ గర్భం దాల్చిన శుభవార్తని నిన్నటి రోజున ప్రకటించిన సంగతి తెలిసిందే. కపూర్ ఇంట కుమారుడో? మనవడో? రాబోతున్నాడు అన్న వార్త తో ఒక్కసారిగా రెండు కుటుంబాల ఆనంధానికి అవదుల్లేవ్. వాళ్లతో పాటు అభిమానులు అంతే సంతోషించారు. కపూర్ ఇంట జూనియర్ రాక్ స్టార్ రాబోతున్నాడంటూ అప్పుడే అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాలు సైతం వెల్లడిస్తారు. ఇక తల్లిదండ్రులుగా ప్రమోట్ అవుతోన్న అలియాభట్-రణబీర్ కపూర్ ఆనందాన్ని అయితే మాటల్లో వర్ణించలేం. బుజ్జి పాపాయికి ఏడాదిలోగానే తల్లిదండ్రులుగా మారిపోతున్నాం అన్న ఉత్సాహం లో ఉన్నారు. అప్పుడే బేబి పట్ల జాగ్రత్తలు మొదలైపోయాయి. అమ్మతరుపు. .అత్త గారు తరపు వారు తొమ్మిది నెలలు పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచిస్తున్నారు. ఇలాంటి వ్యవహారాలు అన్ని సాధారణంగా కెరీర్ పై కొంత ప్రభావాన్ని చూపిస్తాయి. గర్భం దాల్చిన తర్వాత....నెలలు నిండుతున్న సమయంలో తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు కొన్ని ఉంటాయి. వాటిని తూచ తప్పకుండా పాటిస్తూనే పనులు చూసుకోవాల్సి ఉంటుంది. అయితే అలియాభట్ పరిస్థితి మాత్రం ఇక్కడ భిన్నంగా కనిపిస్తుంది. ప్రధానంగా హాలీవుడ్ ప్రాజెక్ట్ అలియాకి



గర్భానికి అడ్డు తగిలేలా కనిపిస్తోంది. ఇటీవలే అలియాభట్ హాలీవుడ్ సినిమా 'హార్ట్ ఆఫ్ స్టోన్' షూటింగ్ లో భాగమైన సంగతి తెలిసిందే. ఈ యాక్షన్ అడ్వెంచర్ షూట్ లో భాగంగా అలియా పై మే నెలలో బ్రిటన్ లో కొన్ని యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించారు. ఇంకా పూర్తి చేయాల్సిన కొన్ని బ్యాలెన్స్ సన్నివేశాలున్నాయి. వాటికి ఇంకా సమయం ఉండటంతో తిరిగి ముంబై వచ్చేసింది. అటుపై హిందీ సినిమా 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ' షూటింగ్ లో జాయిన్ అయింది. ముంబై షెడ్యూల్ పూర్తికాగానే లండన్ వెళ్లి మళ్లీ 'హార్ట్ ఆఫ్ స్టోన్' బ్యాలెన్స్ సన్నివేశాలు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే మెజార్టీ పార్ట్ షూట్ పూర్తయినప్పటికీ పెండింగ్ సీన్స్ కొన్నే ఉన్నా...నడుముకి రోప్ ని బలంగా బిగించుకుని చేయాల్సిన సీన్స్ కొన్ని ఉన్నాయట. ఈనేపథ్యంలో అలియా వాటిలో పాల్గొంటుందా? లేదా? అన్న సందేహం వ్యక్తమవుతోన్న నేపథ్యంలో అలియా మాత్రం వెనక్కి తగ్గడానికి ఏమాత్రం ఇష్టపడటం లేదని సన్నిహిత వర్గాల సమాచారం. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని ఆ సన్నివేశాలు పూర్తి చేస్తుందని సన్నిహితుల నుంచి తెలుస్తుంది. అయితే వాటి చిత్రీకరణ నెమ్మదిగా సాగుతుందని..అనుకున్న షెడ్యూల్ ప్రకారం పూర్తికాపోవచ్చని సమాచారం. ఆలస్యం అవుతుందే తప్ప వాటిని అలియా తప్పక పూర్తిచేసే ఇండియాకి తిరిగొస్తుందని ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనా అలియాభట్ మాత్రం గర్భం తో పెద్ద సాహసం చేస్తుందన్నది వాస్తవం. సాధారణంగా ఏ నటి గర్భంతో యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొనరు. అవసరమై సినిమా నుంచి తప్పుకుంటారు తప్ప! రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడరు. కానీ అలియా మాత్రం రిస్క్ తీసుకోకపోతే రస్క్ దొరకదని బలంగా సంకల్పించి ముందుకు వెళ్తుంది.

## వైష్ణవ్ తేజ్ "రంగ రంగ వైభవంగా" టీజర్ కి సూపర్ రెస్పాన్స్!

పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా కేతికా శర్మ హీరోయిన్ గా గిరీషయ్య దర్శకత్వం లో తెరకెక్కుతున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ రంగ రంగ వైభవంగా. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలు విడుదలై ప్రేక్షకులని, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం కి సంబంధించిన టీజర్ ను చిత్ర యూనిట్ విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ టీజర్ కి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఈ టీజర్ కి యూ ట్యూబ్ లో 4 మిలియన్స్ కి పైగా వ్యూస్ రాగా, 100కే కి పైగా లైక్స్ రావడం విశేషం. ఈ టీజర్ కి వచ్చిన రెస్పాన్స్ తో సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వరుస సినిమాలతో బిజీ అవుతోన్న పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.





స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989